teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 231 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 22 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## శాసనమండలిలో మూడు కీలక బిల్లులకు ఆమోదం



**హైదరాబాద్,డిసెంబర్ 21:** తెలంగాణ శాసనమండలిలో నేడు మూడు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. తెలంగాణ మున్సిపాలిటీ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ పంచాయితీరాజ్ బిల్లులకు శనివారం మండలి ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలోని 80 గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీలుగా మారుస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మున్సిపాలిటీ సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అలాగే ఈసీ ట్రిబ్యునల్ సవరణ మేరకు పంచాయితీ రాజ్ చట్టం షెడ్యూల్ 8 లోని 140 పంచాయితీల సవరణకు వీలు పడేలా పంచాయితీరాజ్ బిల్లును ప్రభుత్వం తీసుకు వచ్చింది.



## కువైట్ రాజుతో ప్రధాని మోదీ

**43 ఏళ్ల తర్వాత తొలిసారి కువైట్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని**
**1981లో కువైట్‌లో పర్యటించిన ఇందిరాగాంధీ**
**కువైట్ రాజుతో పలు అంశాలపై చర్చలు జరపనున్న మోదీ**

**న్యూఢిల్లీ, డిసెంబర్, 21 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ కు బయల్దేరారు. కువైట్‌లో ఆయన రెండు రోజుల పాటు పర్య టించనున్నారు. భారత ప్రధాని కువైట్ లో పర్యటించనుండటం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో, మోదీ పర్యటనకు ప్రాధా న్యత నెలకొంది. 1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ లో పర్యటించారు. 2009లో నాటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఆ దేశంలో పర్యటించారు. కువైట్ పర్యటనలో ఆ దేశ రాజు అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబ్బర్ అల్ సభాతో మోదీ సమావేశమ వుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యే దిశగా ఇరువురు చర్చలు జరపనున్నారు.
వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, సంస్కృతి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.
కువైట్ లో నివసిస్తున్న భారతీయులతో కూడా మోదీ సమావేశం కానున్నారు. వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఆర్థిక ఉగ్రవాదులను వదిలేద్దామా..?


- నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి
- నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు కూడా రైతుబంధు ఇచ్చారని రేవంత్ మండిపాటు
- అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శ



**హైదరాబాద్, డిసెంబర్,21:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తండ్రి పేరు చెప్పుకుని తాను ఈ స్థాయికి రాలేదని చెప్పారు. ఒక్కొక్కడిని తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతుబంధు అమలులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. శాసనసభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు, సాగులో లేని భూమి రైతులకు కూడా రైతుబంధు ఇచ్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల్లో పోయిన భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని దుయ్యబట్టారు. రాళ్లకు, రప్పలకు కూడా రైతుబంధు ఇద్దామా? అని ప్రశ్నించారు.
పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని రేవంత్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారని... మళ్లీ రాళ్లకు, రప్పలకు రైతుబంధు ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకుని ఉంటే తాము కూడా ప్రతిపక్షంలో ఉండేవాళ్లమని చెప్పారు. 2024లోడిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదని అన్నారు.
శాసనసభలో బీఆర్ఎస్ నేతలు చిల్లరగా వ్యవహరించినా తాము ఓపికగా ఉన్నామని రేవంత్‌చెప్పారు. అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్‌సభకు రావడం లేదని, ఉపాధ్యక్షుడు కేటీ ఆర్ వస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి ఓఆర్ఆర్ ను అమ్మి రెండో విడత రుణమాఫీ నిధులిచ్చారని విమర్శించారు. స్విస్ బ్యాంకు కు కూడా అప్పు ఇచ్చే స్థాయికి బీఆర్ఎస్ చేరుకుందని.. ఆ పార్టీ తలుచుకుం టే రూ. 7 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు కూడా తీర్చేస్తుందని రేవంత్‌అన్నారు. రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ నేతల వద్దే ఉందని చెప్పారు. 16 మంది సీఎంలుచేసిన అప్పు రూ. 72వేల కోట్లు అయితే ఒక్క కేసీఆర్ మాత్రమే రూ. 6 లక్షల కోట్లకు పైగాఅప్పులు చేశారని విమర్శించా రు. రాష్ట్రాన్ని దోచుకున్న ఆర్థిక ఉగ్రవాదులను వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు.

## డైవర్షన్ పాలిటిక్స్ కోసమే కేటీఆర్‌పై కేసు

- ఈ సుద్దపూస ఒలింపిక్స్ నిర్వహిస్తాడట
- రేవంత్ పై హరీశ్ రావు ఫైర్
- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారన్న హరీశ్ రావు
- రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకు దిక్కులేకుండా పోయిందన్న హరీశ్ రావు



**హైదరాబాద్,డిసెంబర్, 21:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే కేటీఆర్‌పై కేసు పెట్టారని అన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికిఅటు విజన్ లేదు..ఇటు విజ్‌డమ్ లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ప్రతిష్ఠ దిగజారే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడ ఇంటర్నేషనల్ రేస్ మూడేండ్లు జరగాల్సి ఉంటే, దాన్ని మధ్యంతరంగా రద్దు చేశాడన్నారు.
ఈ పాటిదానికి, ఈ సుద్దపూస 2036లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహిస్తాడంట అంటూ ఎద్దేవా చేశారు. 'కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీశాడన్నట్లు' సామెతను గుర్తు చేస్తూ..ఒప్పందం అయి మూడేళ్ల రేసు నిర్వహించే అవకాశం ఉన్నా ఇంటర్నేషనల్ ఈవెంట్‌ను రద్దు చేసి ఒలింపిక్స్ నిర్వహిస్తానని డబ్బా కొడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్ధాంతరంగా రద్దు చేయడం వల్ల నష్టం జరిగిందని లండన్‌లో ప్రభుత్వం మీద కేసు వేసిందని,ఆ కేసు గెలిస్తే రాష్ట్ర ప్రతిష్ఠ మరింత దిగజారుతుందన్నారు.
ఇది కేవలం కేటీఆర్‌కు సంబంధించిన అంశం కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించినది అని అన్నారు.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఇప్పుడు ఏదో శోధించినట్లు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా నేడు రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు రాకుండా పోయాయని, ఉద్యోగ కల్పనకు దిక్కు లేకుండా పోయిం దని హరీశ్ రావు విమర్శించారు.

## ఆటోడ్రైవర్లకు ఇస్తానన్న రూ.12వేల సాయం ఏమైంది..?

**ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పు?**
- సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ఆటోడ్రైవర్లకు ఇస్తానన్న రూ.12వేల సాయం ఏమైందంటూ కేటీఆర్ నిలదీత
- అన్ని వర్గాలను మోసగించారంటూ కేటీఆర్ ఆగ్రహం
- సిద్దిపేటలో అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న వార్తను షేర్ చేసిన కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్, 21:**
సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆటోడ్రైవర్లకు ఇస్తానన్న రూ. 12వేల సాయం ఏమైందని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. ఆటో డ్రైవర్లతో పాటు అన్ని వర్గాలను మోసగించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో అప్పుల బాధతో ఓఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన వార్తను'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా'ఇదేనా రేవంత్..నువ్వు తీసుకొచ్చిన మార్పు?' అంటూ కేటీఆర్ షేర్ చేశారు. "ఇదేనా రేవంత్.. నువ్వు తీసుకొచ్చిన మార్పు? పైసలతో ధగధగ మెరిసిన చేతుల్లోకి పురుగు మందు డబ్బాలు రావడమే మార్పా? ఆదాయంతో నిండిన ఆనందమయ జీవితాల్లోకి ఆత్మహత్య ఆలోచన చొరబడటమే మార్పా? రేవంత్.. ఆటోడ్రైవర్లకు నువ్వు ఇస్తానన్న రూ. 12వేల సాయమేది? రాహుల్ గాంధీ.. ఆటో వాలాలకు నీ ఆపన్నహస్తమేది? ఆటో డ్రైవర్లనే కాదు.. అన్ని వర్గాలను మోసగించారు. తెలంగాణ నుతడిగుడ్డతో గొంతుకోస్తున్నారు.
ఇదేఏడాదికాలంగా తెలంగాణచూస్తున్న మార్పు!" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.





మాదాపూర్‌లో


## భారీ అగ్నిప్రమాదం

**ఇనార్బిట్‌మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగా చెలరేగిన మంటలు**
**సత్వ ఎలిక్విర్ భవనంలోని ఐదో అంతస్తులో ఘటన**
**మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది**

**హైదరాబాద్,డిసెంబర్, 21:** హైదరాబాద్ మాదాపూర్ లోని ఓబార్ అండ్ రెస్టారెంట్‌లో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇనార్బిట్‌మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగామంటలు చెలరేగాయి. దాంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. సత్వఎలిక్విర్ భవనంలోనిఐదో అంతస్తులో ఈఘటన చోటు చేసుకుంది. ఇక అగ్ని ప్రమా దానికిసిలిండర్లు పేలడంతో భవనం పాక్షికంగా దెబ్బతింది. ఈ అగ్ని ప్రమదంతో సమీపంలో ఉన్న సాఫ్ట్ కంపెనీల ఉద్యోగులను అధికారులు అక్కడినుంచి పంపించివేశారు.కాగా,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హత్య కేసు నిందితుడికి మరణ శిక్ష

- నాంపల్లి కోర్టు సంచలన తీర్పు..
- భార్య, అతని స్నేహితుడిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన భర్త
- మంటల్లో కాలి చిన్నారి సహా ముగ్గురు మృతి
- ముద్దాయికి సహకరించిన స్నేహితుడికి యావజ్జీవ శిక్ష




**హైదరాబాద్,డిసెంబర్, 21:**
హైదరాబాద్‌లోని నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ముగ్గురు మృతికి కారణమైన ముద్దాయికి కోర్టు మరణశిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే.. నారాయణగూడలో నాగులు సాయిలు, ఆర్తి అనే దంపతులు పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో భర్తకు దూరంగా ఉండాలని ఆర్తి నిర్ణయించుకుని వెళ్లిపోయింది.
ఆతర్వాత నాగరాజు అనే యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నదన్న అనుమానంతో ఆర్తిని పలు మార్లు సాయిలు హెచ్చరించాడు. అయినా ఆమె వినకుండా నాగరాజుతో కలిసి ఉండటాన్ని గమనించి ఇద్దరిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు.
ఈ ఘటనలో పదినెలల చిన్నారి సైతం తీవ్రంగా గాయపడింది. చికిత్స పొందుతూ ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన 2022 లో జరిగింది.
ఆర్తి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాయిలు, అతనికి సహకరించిన స్నేహితుడు రాహుల్‌ను అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టులో సుదీర్ఘ వాదనల అనంతరం శుక్రవారం న్యాయమూర్తి సంచలన తీర్పు వెలువరించారు. చిన్నారితో సహా ముగ్గురి మృతికి కారణమైన సాయిలుకి మరణశిక్ష విధిస్తూ, అతనికి సహకరించిన స్నేహితుడు రాహుల్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు.



మెరుగుపడ్డ చిన్నారి

## శ్రీతేజ ఆరోగ్యం

- సంధ్య థియేటర్ తొక్కిసలాట..
- తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుడు
- శ్రీతేజ కళ్లు తెరుస్తున్నాడని తెలిపిన వైద్యులు

**హైదరాబాద్,డిసెంబర్, 21:**
'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కొంత మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. చికిత్సకు స్పందిస్తున్న శ్రీతేజ కళ్లు తెరుస్తున్నాడట. చికిత్సకు స్పందిస్తున్నాడట. ట్యూబ్ ద్వారా చిన్నారికి ఆహారం అందిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. కోలుకోవడానికి ఇంకొంత సమయం పడుతుందని చెప్పారు.

# అభివృద్ధి చేయరు.. నిషేధం తొలగించరు



ధర్మపురి : గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని వారు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇళ్లను, స్థలాలను ప్రభుత్వం ఏళ్ల తరబడి నిషేధిత జాబితాలో ఉంచడంతో నూతన గృహాలు కట్టుకోలేక.. స్థలాలు అమ్ముకోలేకపోతున్నామని వాపోయారు. 2016లో దేవాదాయ శాఖాధికారులు ధర్మపురి ప్రధాన ఆలయంతో పాటు, క్షేత్రాన్ని అభివృద్ధి పరచేందుకు ఆర్సీ నంబర్ 15/2016 ద్వారా మొత్తం 50 ఇళ్లు, ప్రైవేటు వ్యక్తుల స్థలాలను సేకరించారు. రెవెన్యూ అధికారుల సర్వే ద్వారా అప్పటి కలెక్టర్ 50 గృహాలు, ఇతర స్థలాలపై నిషేధం విధించారు. దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు 2018లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం రూ.46 కోట్ల నిధులు మాత్రమే విడుదల చేసింది. అయినా వీటిలో ఒక్క రూపాయిని అధికారులు ఖర్చు చేయలేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇళ్లను, ఖాళీ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచడంతో వాటిని తొలగించాలని బాధితులు కార్యాలయాల చుట్టు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేదు. ఆలయాన్ని అభివృద్ధి పరచకుండా.. తమ ఇళ్లను నిషేధిత జాబితాలో ఉంచడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా నిషేధం కొనసాగిస్తున్నారని వాపోయారు. దేవస్థానం అభివృద్ధి పేరుతో తమ ఇళ్లను అనుమతులు లేకుండా, నోటీసులు ఇవ్వకుండా నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. ఆలయానికి దూరంగా ఉన్న ఇళ్ల వివరాలను సైతం అధికారులు నిషేధిత జాబితాలో ఉంచారు. నిషేధిత జాబితాలోంచి తొలగించాలని పలువురు కోర్టులను ఆశ్రయించారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వ హయాంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదు. నూతన ఇంటి నిర్మాణం చేపట్టాలన్నా.. రుణం పొందాలన్నా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఆలోచించి వెంటనే నిషేధిత జాబితాలోంచి అన్ని ఇళ్లను తొలగించాలి. ఏళ్ల తరబడి ఈ సమస్య పెండింగులో పెడుతున్నారు. అధికారుల నిర్ణయాలతో తామంతా వీధిన పడే పరిస్థితి నెలకొంది. ఇంటిపై రుణం ఉండటంతో బ్యాంకర్లు కూడా ఇబ్బంది పెడుతున్నారు. దేవస్థానం పరిసర ప్రాంతంలో నలభై ఏళ్ల కిందటే ఇంటిని కొనుగోలు చేశాను. ఆర్థిక ఇబ్బందుల తరుణంలో అధికారులు ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చడంతో విక్రయించే పరిస్థితి లేదు. నిషేధిత జాబితా సమస్యపై త్వరలోనే చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం కోర్టులో ఉన్న కేసులన్నీ చివరి దశలో ఉన్నాయి. ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తాం.

# ఆరుతడికి ఊతమేది!

జగిత్యాల : దశాబ్దం కిందటి వరకు ఉమ్మడి జిల్లాలో ప్రధాన పంట పత్తి, మక్క, పసుపు తదితర అన్ని పైర్లను దాటుకుని ప్రస్తుతం కేవలం వరివిస్తీర్ణం గణనీయంగా పెరిగి పంటలవైవిధ్యం దెబ్బతింటోంది. ఆరుతడి పంటల సాగుకు కూలీల కొరత, మద్దతు ధరకు సేకరించకపోవటం, మార్కెటింగ్ సమస్య, కోతులు, నెమళ్లు, అడవిపందులు తదితర వన్యప్రాణుల బెడద, విత్తన రాయితీని, ఆరుతడి పైర్లకు ఉపకరించే బిందుసేద్య రాయితీని ఎత్తివేయటంతో పాటు సాగునీటి లభ్యత పెరగటం తదితర కారణాలతో రైతులందరూ వరివైపే మళ్లారు. జగిత్యాల పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానంలో రాష్ట్రంలోనే వరి, నువ్వులపై అత్యధిక పరిశోధనలు సాగుతున్నాయి. పొలాసలో వేరుసెనగ, పత్తి, కంది, చెరకు తదితర అన్నిరకాల ఆరుతడి పంటలపై పరిశోధనలను చేపడితే ద్వారా మన ప్రాంత నేలలకు అనువైన అధిక దిగుబడి వంగడాల రూపకల్పన సాధ్యపడుతుంది. ఇటీవల జగిత్యాల జిల్లాలో ఆవాలసాగు గణనీయంగా పెరుగుతున్నందున కేంద్రం ప్రకటించినట్లు పొలాస పరిశోధనస్థానంలో ఐసీఏఆర్ ఆవాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పరచాలి. ఐసీఏఆర్ కృషివిజ్ఞాన కేంద్రం జమ్మికుంటలో ఉండగా ఇక్కడ పూర్తిస్థాయి పత్తి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సెనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, ఆముదం, పెసర, మినుము తదితరాల్లో మేలైన వంగడాలను రూపొందించటం, ఆరుతడి పంటల్లో దిగుబడులు పెరిగి చీడపీడలు, కలుపు నివారణ రసాయనాలను శాస్త్రవేత్తలు అందుబాటులోకి తెచ్చినట్లయితే నల్లరేగటి నేలలున్న పెద్దపల్లి, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల రైతుల క్రమంగా వీటిసాగును పెంచుతారు. పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో ఏరువాక కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పెద్దపల్లి జిల్లా కూనారం వరి పరిశోధనస్థానంలో పలు ఆరుతడి పంటలపై పరిశోధనలను చేపట్టాలి. కరీంనగర్



పరిశోధనస్థానంలో కేవలం మొక్కజొన్నపైనే పరిశోధనలు సాగుతుండగా మన రైతులు పండించే, స్థానిక నేలలకు అనువైన పంటలపై పరిశోధనలను చేపట్టి చేపట్టి తెలంగాణ సీడ్స్ ద్వారా రైతులకు రాయితీపై అన్నిరకాల విత్తనాలను ఇచ్చినట్లయితే రైతులకు ప్రోత్సాహకంగా ఉంటుంది. పంట మార్పిడి పాటించాలి వరి స్థానంలో మరోపంటగా ఆరుతడిని పండిస్తే పంటల సరళి, నేలస్థితిగతులు మెరుగుపడతాయి. నేలలు, నీటిలభ్యత, కూలీలు, వన్యప్రాణుల బెడద,మార్కెటింగ్ చూసుకుని రైతులు పంటమార్పిడి పాటించాలి. జగిత్యాల చల్‌గల్ వాలంతరీ ప్రదర్శన క్షేత్రంలో ఉద్యాన పరిశోధస్థానాన్ని ఏర్పాటు చేసినట్లయితే మామిడి, పసుపు, ఉల్లి, అల్లం, కూరగాయలు, పసుపు, మిరప, ఇతర సీతాఫల్, జామ, బత్తాయి, బొప్పాయి, అల్లం, కర్బూజా, సపోటా, అరటి తదితర పండ్లు, పూలసాగును చేపట్టే రైతులకు మేలైన వంగడాలు అందుబాటులోకి వస్తాయి. జగిత్యాల మామిడి మార్కెట్లో శాశ్వత పండ్ల మార్కెటును ఏర్పాటుచేస్తే రైతులకు ఏడాది పొడవునా విక్రయ అవకాశాలుంటాయి.


# అభివృద్ధి చేయరు.. నిషేధం తొలగించరు



ధర్మపురి : గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని వారు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇళ్లను, స్థలాలను ప్రభుత్వం ఏళ్ల తరబడి నిషేధిత జాబితాలో ఉంచడంతో నూతన గృహాలు కట్టుకోలేక.. స్థలాలు అమ్ముకోలేకపోతున్నామని వాపోయారు. 2016లో దేవాదాయ శాఖాధికారులు ధర్మపురి ప్రధాన ఆలయంతో పాటు, క్షేత్రాన్ని అభివృద్ధి పరచేందుకు ఆర్సీ నంబర్ 15/2016 ద్వారా మొత్తం 50 ఇళ్లు, ప్రైవేటు వ్యక్తుల స్థలాలను సేకరించారు. రెవెన్యూ అధికారుల సర్వే ద్వారా అప్పటి కలెక్టర్ 50 గృహాలు, ఇతర స్థలాలపై నిషేధం విధించారు. దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు 2018లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం రూ.46 కోట్ల నిధులు మాత్రమే విడుదల చేసింది. అయినా వీటిలో ఒక్క రూపాయిని అధికారులు ఖర్చు చేయలేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇళ్లను, ఖాళీ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచడంతో వాటిని తొలగించాలని బాధితులు కార్యాలయాల చుట్టు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేదు. ఆలయాన్ని అభివృద్ధి పరచకుండా.. తమ ఇళ్లను నిషేధిత జాబితాలో ఉంచడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా నిషేధం కొనసాగిస్తున్నారని వాపోయారు. దేవస్థానం అభివృద్ధి పేరుతో తమ ఇళ్లను అనుమతులు లేకుండా, నోటీసులు ఇవ్వకుండా నిషేధిత జాబితాలో చేర్చారన్నారు. ఆలయానికి దూరంగా ఉన్న ఇళ్ల వివరాలను సైతం అధికారులు నిషేధిత జాబితాలో ఉంచారు. నిషేధిత జాబితాలోంచి తొలగించాలని పలువురు కోర్టులను ఆశ్రయించారు.
ఈ విషయాన్ని గత ప్రభుత్వ హయాంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదు. నూతన ఇంటి నిర్మాణం చేపట్టాలన్నా.. రుణం పొందాలన్నా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఆలోచించి వెంటనే నిషేధిత జాబితాలోంచి అన్ని ఇళ్లను తొలగించాలి.
ఏళ్ల తరబడి ఈసమస్య పెండింగులో పెడుతున్నారు. అధికారుల నిర్ణయాలతో తామంతా వీధిన పడే పరిస్థితి నెలకొంది. ఇంటిపై రుణం ఉండటంతో బ్యాంకర్లు కూడా ఇబ్బంది పెడుతున్నారు. దేవస్థానం పరిసర ప్రాంతంలో నలభై ఏళ్ల కిందటే ఇంటిని కొనుగోలు చేశాను. ఆర్థిక ఇబ్బందుల తరుణంలో అధికారులు ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చడంతో విక్రయించే పరిస్థితి లేదు. నిషేధిత జాబితా సమస్యపై త్వరలోనే చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం కోర్టులో ఉన్న కేసులన్నీ చివరి దశలో ఉన్నాయి. ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తాం.


# సమస్యల వలయంలో శాతవాహన



కరీంనగర్ : విద్యార్థుల మేధోశక్తికి పదును పెడుతూ వారిని భావి భారత పౌరులుగా తీర్చిద్దాల్సిన ప్రాంగణాలు.. విద్యార్థి శక్తిని దేశానికి ఉపయోగపడేలా చేయాల్సిన విద్యా కర్మాగారాలు.. అలాంటివి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం సమస్యలకు లోగిలిగా మారింది. మే 21న గత ఉపకు లపతి పదవి ముగిసింది. ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ఐఏఎస్ సురేంద్రమోహన్ నాలుగు నెలలుగా కొనసాగుతున్నారు. విశ్వవిద్యాలయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తూ సామాజిక కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా.. విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. రెండు నెలలుగా వర్సిటీలో విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది. శాశ్వత ఉపకులపతిని నియమించాలని కోరుతూ, విజిలెన్స్ విచారణ పారదర్శకం గా జరిపించాలని కోరుతూవిద్యార్థి సంఘాలు దఫాలుగా ఆందోళనలు చేస్తూ..ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు సమర్పిస్తున్నారు. విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ నోటిఫికేషన్ జారీ చేయటంలేదు. వందలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పేరుకు మాత్రమే విశ్వవిద్యాలయంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది. ఏటాకొత్త కోర్సులు ప్రవేశపెట్టి విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్య పెంచటానికి ప్రయత్నం చేయాలి. కానీ వాటిజాడే లేదు. పాలక మండలి(ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్)గా పిలిచే శాతవాహన విశ్వ విద్యాలయానికి పూర్తి స్థాయి పాలక మండలి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగింది. ఆ తర్వాత రాష్ట్ర ఆర్థిక, ఉన్నత, డిగ్రీ విద్య కమిషనర్లు, కార్యదర్శులతోపాటు ఎస్‌యూ వీసీ సభ్యుడిగా ఉండే తాత్కాలిక కార్యనిర్వాహక మండలి మాత్రమే కొనసాగుతోంది. ఇన్‌ఛార్జి ఉపకులపతి నాలుగు నెలల కిందట వచ్చారంటే.. మళ్లీ ఇటీవల విశ్వవిద్యాలయానికి వచ్చారు. ప్రభుత్వ శాఖల పనుల నిర్వహణలో తీరిక లేకపోవటంతో ఈ సమస్య ఎదురవుతోంది. ఏ సంతకం అవసరమైనా, ఏ ప్రతిపాదన ఆమోదానికైనా విశ్వవిద్యాలయం సిబ్బంది హైదరాబాద్‌కు వెళ్లి సంతకం తీసుకొస్తున్నారు. విధానపరమైన, అభివృద్ధి పనుల నిర్ణయాలు తీసుకోవటంలో జాప్యం జరుగుతోంది. బోధన, బోధనేతర ఉద్యోగుల సమస్యలతోపాటు విద్యార్థి పరిశోధకుల సమస్యలు పరిష్కారంకావటంలేదు. శాశ్వత ఉపకులపతులు ఇదిగో,అదిగో వస్తున్నారని ప్రభుత్వం ఊరడింపు ప్రకటనతో సరిపుచ్చుతోంది. సమస్యల పరిష్కారం జాప్యం చోటు చేసుకుంటుంది. ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకుంటే చరవాణిలో సంప్రదిస్తూ నిర్ణయం తీసుకుం టున్నాం. శాశ్వత వీసీ త్వరలో వచ్చే అవకాశముంది.

# అడ్డంకులు తొలగేదెన్నడో?

వీర్నపల్లి : మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రహదారులు మంజూరు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన పనులు నత్తనడకన సాగుతున్నాయి. గడువు సమీపిస్తున్నా పనులపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వీర్నపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ తోపాటు 25 కిలోమీటర్ల బీటీ రోడ్డు, వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసింది. బీటీ రోడ్డు పనులు సుమారు ఐదేళ్ల క్రితం పూర్తయ్యాయి. గర్జనపల్లిలో ఇటీవల సీసీ రోడ్డు పూర్తికాగా, వీర్నపల్లిలో నాలుగు నెలల క్రితం ప్రారంభమయ్యాయి. 52 అడుగుల మేర విస్తరించేందుకు గ్రామసభ తీర్మానం చేసింది. మండల కేంద్రంలో సుమారు ఒక కిలోమీటరు మేర రహదారికి ఇరువైపులా ఉన్న ఇళ్లు తొలగించారు. మరో ఆరు వందల మీటర్ల పరిధిలో ఇళ్లను తొలగించాల్సి ఉంది. నవంబరు వరకు గడువు ఉన్నా పనుల పూర్తిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.పరిహారంపై ఆశలు... గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అంబేడ్కర్ నగర్‌లో 40 మంది పైగా స్వచ్ఛందంగా తొలగించి కొత్తగా నిర్మాణాలు చేసుకొన్నారు.రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు దక్కించుకున్న గుత్తేదారు మధ్యలో చేతులెత్తేయడంలో వారికి బిల్లులు రాలేదు. సుభాష్‌నగర్, హనుమాన్‌నగర్‌లో ఆరు వందల మీటర్ల వరకు ప్రస్తుతం




30 పైగా ఇళ్లను తొలగించాల్సి ఉంది. తొలగిస్తే మళ్లీ కట్టుకునే స్తోమత వారికి లేదు. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే వరకు పాత ఇంటిని తొలగించేది లేదని యజమానులు స్పష్టం చేశారు.
రహదారి విస్తరణకు ముందే కరెంటు స్తంభాలు తొలగించాల్సి ఉండగా అంచనాలు తయారీ చేసి సెస్‌కు అందించారు. ఇందుకోసం రూ. 43 లక్షలు ఖర్చవుతుండగా టోకెన్ ఇచ్చారు. అసలే నష్టాల్లో ఉన్న సెస్ టోకెన్‌పై ఆధారపడి స్తంభాలు చేసేందుకు ముందుకు రావడం లేదు. సీసీ రోడ్డుకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. వంతెనల వద్ద అప్రోచ్ రోడ్లు కోతకు గురవుతున్నాయి. రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి.

# అసంపూర్తిగా ఉన్న
# తాగునీటి పథకాల పనులు



సూళ్లూరుపేట: పురపాలక సంఘాల్లోని ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత నీటిని అందించాలన్న బృహత్తర లక్ష్యం.. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నిధులతో చేపట్టిన పనులు అటకెక్కాయి. గత ప్రభుత్వం తాగునీటి పనుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. బిల్లుచెల్లింపులు అడ్డుకోవడంతో గుత్తేదారు పనులు ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రస్తుతం గుక్కెడు నీటికి పట్నంవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాల పనులను రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో ఏఐఐబీ బృంద సభ్యులు పరిశీలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో పనుల పూర్తిపై ఆశలు చిగురించాయి. నెల్లూరు ప్రజారోగ్యశాఖ సర్కిల్ పరిధిలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూరు,అద్దంకి, కనిగిరి,చీమకుర్తి, గిద్దలూరు పురపాలక సంఘాలతోపాటు చిత్తూరు నగరపాలక సంస్థలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి ఎద్దడి పరిష్కారానికి 2018లో ఏఐఐబీ రూ.559 కోట్లు నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లయ్ అండ్ సీవేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు ఫేస్-1 కింద రూ.559 కోట్లను కేటాయించారు. 2018సెప్టెంబరులో సాంకేతిక అనుమతులు వచ్చాయి. టెండర్లను ఎన్‌సీసీ దక్కించుకుంది. 2019 ఫిబ్రవరిలో ఒప్పందం కుదరగా రెండేళ్లలో పనులు పూర్తిచేయాల్సి ఉంది. తదనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. తదనంతరం గతేడాది వరకు గడువు పొడిగించారు. కొవిడ్ తర్వాతగుత్తేదారు అన్నిచోట్లా చురుగ్గా పనులు ప్రారంభించారు. ట్యాంకు ల నిర్మాణం,సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నుంచి గొట్టాల వేయడం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు వీధుల్లోనూ వీలుగా పైపులైన్లు సైతం చేపట్టారు. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గుత్తేదారులు పనులు చేయడం ఆపేసి,సామగ్రిని సైతం తీసుకెళ్లిపోయారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలక సంఘాల్లో శాశ్వత తాగునీటి ఎద్దడి నిర్మూలనకుగాను 2018లో ఏఐఐబీ రూ.237.63 కోట్లు మంజూరు చేసింది. సూళ్లూరుపేటకు రూ.112.19 కోట్లు, నాయుడుపేటకు రూ.125.44 కోట్లు కేటాయించారు. ఏఐఐబీ వాటా రూ.166.34 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.71.29 కోట్లు. ఇప్పటివరకు పనులు చేసినందుకుగాను ఏఐఐబీ రూ.56.83 కోట్లు విడుదల చేయగా ఆ మేరకు సూళ్లూరుపేట, నాయుడుపేటలో ఇప్పటి దాకా 35 శాతం మేర పనులు పూర్తయ్యాయి. సూళ్లూరుపేట మండల ంలోని మంగళంపాడు చెరువులో రెండువేల ఎంఎల్ సామర్థ్యంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. నాయుడుపేట వద్ద 1,417 ఎంఎల్ సామర్థ్యంతో ఏర్పాటు చేయాల్సిన ఎస్ఎస్‌ట్యాంకు పనులు కొద్దిమేర జరిగాయి. పుత్తూరు పురపాలక సంఘానికి తాగునీటి అందించేందుకు శ్రీకాళహస్తి సమీపాన కండలేరు-పూండి కాల్వ నుంచి 55 కి.మీ. పైపులైన్ వేయాల్సిఉండగా 35 కి.మీ.మాత్రమే జరిగాయి. రాయపేడు, లక్ష్మీపు రం వద్ద సంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

# తగ్గిన లక్ష్యం.. మించిన సమయం



బోయినపల్లి: జలాశయాలు, చెరువుల్లో వదలాల్సిన చేప పిల్లల లక్ష్యాన్ని ఈ ఏడాది కుదించారు.టెండర్ ప్రక్రియలో జాప్యం, సీజన్ ముగుస్తుండటం వంటి అంశాలే ఇందుకు కారణం.రీంనగర్, సిరిసిల్ల, వేములవాడకు చెందిన వ్యాపారులు జలాశయాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుండగా, హైదరాబాద్‌కు చేపలను పలువురు ఎగుమతి చేస్తున్నారు. అందుబాటులో లేక... మూడు జలాశయాలతోపాటు 430 చెరువుల్లో చేప పిల్లలు వదలాలని నిర్ణయించారు. గుత్తేదారు ముందుకు రావడంతో త్వరలో మధ్యమానేరు జలాశయం బ్యాక్‌వాటర్‌లో చేప పిల్లలు వదలనున్నారు. మత్స్యశాఖ అధికారులు ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మత్స్యకారులకు స్థానికంగా ఉన్న చెరువులు, జలాశయాల్లో జీవనోపాధి కల్పించాలని చేప, రొయ్య పిల్లలను ఏటా ప్రభుత్వం వదులుతుంది. జిల్లాలోని మధ్యమానేరు, ఎగువ మానేరు, అన్నపూర్ణ జలాశయాలతోపాటు చెరువులు, కుంటల్లో చేప పిల్లలను ఏటా వేస్తున్నారు. జలాశయాల్లో రొయ్య పిల్లలను కూడా వదులుతున్నారు. జిల్లాలో సుమారు 116 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 8 వేల మంది పైగా సభ్యులున్నారు. చెరువుల్లో 35-40 ఎంఎం, జలాశయాల్లో 80-100 ఎంఎం బరువు ఉన్న రాహు, బంగారు తీగ, బొచ్చె రకాలకు చెందిన నెల రోజుల వయసున్న చేప పిల్లలను విడిచిపెడుతున్నారు.ఇవి బాగా పెరిగిన తరవాత మత్స్యకారుల వేట సమయంలో కిలో, ఆపైన బరువు ఉన్న చేపలు లభిస్తున్నాయి. మత్స్యకారులతోపాటు చేపల విక్రయాలతో వందల మందికి ఉపాధి కలుగుతుంది. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడకు చెందిన వ్యాపారులు జలాశయాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుండగా, హైదరాబాద్‌కు చేపలను పలువురు ఎగుమతి చేస్తున్నారు. అందుబాటులో లేక... మూడు జలాశయాలతోపాటు 430 చెరువుల్లో చేప పిల్లలు వదలాలని నిర్ణయించారు. అయితే టెండర్ ప్రక్రియలో జాప్యం, సీడ్‌ఫాంలలో సరిపడా పిల్లలు లేకపోవడంతో ప్రస్తుత సంవత్సరంలో లక్ష్యాన్ని 71 లక్షలకు కుదించారు. మధ్యమానేరు, అన్నపూర్ణ, ఎగువమానేరు జలాశయాల్లో చేప పిల్లలతోపాటు రొయ్య పిల్లలను ఏటా వదులుతున్నారు. అయితే చేప పిల్లల విడుదలకు ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో టెండర్, ఇతర ప్రక్రియ పూర్తి కావడంతో విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా రొయ్య పిల్లల విడుదలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. సీజన్ ముగుస్తుండటంతో ఈ సంవత్సరంలో రొయ్య పిల్లల పంపిణీ లేనట్లే. దీంతో ఈ ఏడాది మూడు జలాశయాల పరిధిలో రొయ్యలు కనిపించవు. జిల్లాలో 430 చెరువులు, జలాశయాల్లో మొదటగా 1.40 లక్షల చేప పిల్లలు వదలాలని నిర్ణయించినప్పటికీ ప్రస్తుతం 71 లక్షల చేప పిల్లలు వదిలేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు త్వరలో పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నాం. రొయ్య పిల్లల పంపిణీపై స్పష్టత లేదు. ఈ ఏడాది రొయ్యల విడుదల సాధ్యం కాకపోవచ్చు.

# కంపుకొడుతున్న కాగజ్‌నగర్!
# కాలనీల్లో పేరుకుపోయిన చెత్త



కాగజ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం పేరిట కాలనీల్లో పరిశుభ్రత పాటించాలని విస్తృతప్రచారం చేసింది. కానీ కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో పారిశుధ్యం పడకేసింది. పదిహేనురోజులుగా కాలనీల్లో చెత్తను ఎత్తేందుకు కాంట్రాక్టు కార్మికులు రావటం లేదు. దీనితో కాలనీలన్నీ కంపుకొడుతున్నాయి. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పదిహేను రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టారు.
దీంతో కాలనీల్లో చెత్త తీసుకెళ్లేవారు లేక రోడ్లపైకి వస్తోంది. వాటిల్లో పందులు, పశువులు తిరుగుతున్నాయి. కాలనీల్లో దుర్గంధ వెదజల్లుతుండడంతో భరించలేని పరిస్థితి నెలకొంది. ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవటం, మూడేళ్లుగా పీఎఫ్, ఈఎస్‌ఐ డబ్బులు కార్పొరేషన్‌కు చెల్లించకపోవటంతో తమ భవిష్యతు అగమ్యగోచరంగా మారిందని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిస్తేనే తాము విధుల్లో చేరుతామని పారిశుధ్య కార్మికుల పేర్కొంటున్నారు. కాలనీలుకంపు కొడుతున్నా అధికారులు ఎందుకు పర్యటించటం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు ఒక్కసారి కాలనీల్లో పర్యటిస్తే ఇక్కడి పరిస్థితి తెలుస్తుందని కాలనీల్లోని మహిళలు పేర్కొంటున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## విద్యారంగానికి పొంచి ఉన్న ప్రమాదం

అతిపెద్ద జనాభా కలిగిన భారత దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఫలితంగా దేశ భవిష్యత్తు ప్రమాదంలో కనిపిస్తోంది. ఇండియాలోని విద్యారంగం సువిశాలంగా ఉన్నా.. దేశంలో విద్యార్థులు చదువులో ఫెయిలవుతున్నారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం తగిన వనరులు కేటాయించడం లేదు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే వారు లక్షమంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీంతోపాటు దేశంలో పది లక్షల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రిపోర్ట్ లోని ఈ గణాంకాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని.. విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉపాధ్యాయులపై ప్రపంచ నివేదిక 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 44 మిలియన్ల ప్రాథమిక మరియు మాధ్యమిక ఉపాధ్యాయుల అత్యవసర అవసరాన్ని వెల్లడిస్తోంది. ఇందులో సెకండరీ స్థాయిలో పది మందిలో ఏడుగురు ఉపాధ్యాయుల కోసం డిమాండ్ ఉంది మరియు ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులలో సగం మందిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. 2030 నాటికి 15 మిలియన్ల మంది కొత్త ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని అంచనా వేయబడిన సబ్-సహారా ఆఫ్రికా ముఖ్యంగా ప్రభావితమైంది. ఈ డిమాండ్ స్థాయి, దాని భౌగోళిక చిక్కులు మరియు విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తులపై తదుపరి ప్రభావాలను అర్థం చేసుకోవడం గురుత్వాకర్షణను అర్థం చేసుకోవడానికి ప్రాథమికమైనది. పరిస్థితి.ఉపాధ్యాయుల కొరత ప్రపంచ సమస్య, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మాత్రమే కాకుండా యూరప్ మరియు ఉత్తర అమెరికా వంటి అధిక-ఆదాయ ప్రాంతాలలో కూడా ప్రబలంగా ఉంది. మంచి వనరులతో కూడిన విద్యా వ్యవస్థలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతాలు అర్హత కలిగిన అధ్యాపకులను నియమించుకోవడానికి మరియు నిలుపుకోవడానికి కష్టపడుతున్నాయి, విద్యా నాణ్యత మరియు ఈక్విటీకి గణనీయమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా, ప్రైమరీ టీచర్లలో అట్రిషన్ రేట్లు ప్రపంచవ్యాప్తంగా 2015లో 4.62 శాతం నుండి 2022లో 9.06కి దాదాపు రెట్టింపు అయ్యాయి, ఉపాధ్యాయులు వారి ప్రారంభ ఐదేళ్లలో తరచుగా వృత్తిని విడిచిపెట్టారు. ఈ కొరత యొక్క విస్తృత స్వభావాన్ని మరియు దాని సామాజిక-ఆర్థిక ప్రభావాలను అర్థం చేసుకోవడం సమర్థవంతమైన, అన్నింటినీ కలుపుకొని పరిష్కారాలను రూపొందించడంలో కీలకమైనది.ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు సమగ్ర దృక్పథం అవసరం. రిక్రూట్‌మెంట్‌కు మించి, ఉపాధ్యాయుల ప్రేరణ, శ్రేయస్సు, నిలుపుదల, శిక్షణ, పని పరిస్థితులు మరియు సామాజిక స్థితి వంటి అంశాలకు శ్రద్ధ అవసరం. వృత్తిపరమైన అభివృద్ధి, స్వయంప్రతిపత్తి మరియు ఉద్దేశ్యానికి సమానమైన ప్రాప్యతతో ఆకర్షణీయమైన కెరీర్ మార్గాలను సృష్టించడం ఉపాధ్యాయుల ప్రేరణను కొనసాగించడంలో కీలకమైనది. ఈ సమస్య యొక్క బహుముఖ స్వభావాన్ని గుర్తించడం మరియు సమగ్రమైన వ్యూహాలను ప్రతిపాదించడం శాశ్వత పరిష్కారాలను కనుగొనడంలో కీలకం.ఉపాధ్యాయ వృత్తిలో లింగ సమానత్వాన్ని పెంపొందించే సమగ్ర విధానాలు చాలా ముఖ్యమైనవి. విభిన్నమైన టీచింగ్ వర్క్‌ఫోర్స్‌లు వారు సేవలందించే కమ్యూనిటీలను ప్రతిబింబిస్తూ విద్య యొక్క ఔచిత్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. ఉపాధ్యాయ వృత్తిలో పురుషులను నిమగ్నం చేస్తున్నప్పుడు నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా ప్రారంభ సంవత్సరాల్లో విద్యలో, క్లిష్టమైనది. లింగ-సమతుల్య టీచింగ్ వర్క్‌ఫోర్స్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మరియు విద్యా ఫలితాలపై దాని ప్రభావం కలుపుకొని మరియు సమర్థవంతమైన విద్యా వ్యవస్థలను రూపొందించడంలో కీలకమైనది.వేతనాలు, పని పరిస్థితులు మరియు విద్యలో పెట్టుబడి పెంపుదల ఉపాధ్యాయుని శ్రేయస్సు మరియు ప్రేరణను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. నిర్ణయం తీసుకోవడంలో ఉపాధ్యాయులను చేర్చుకోవడం మరియు సహకార పాఠశాల సంస్కృతిని పెంపొందించడం నాణ్యమైన అధ్యాపకులను ఆకర్షించగలదు మరియు నిలుపుకోవచ్చు. అనుభవశూన్యుడు ఉపాధ్యాయులలో తగినంత పెట్టుబడి పెట్టడం వలన అట్రిషన్ తగ్గించవచ్చు మరియు కొరతను స్థిరంగా పరిష్కరించవచ్చు. సమర్థవంతమైన సంస్కరణలను అమలు చేయడానికి ఈ చర్యల యొక్క సూక్ష్మ వివరాలను మరియు బోధనా ప్రకృతి దృశ్యంపై వాటి సంభావ్య ప్రభావాన్ని అన్వేషించడం చాలా అవసరం. 2030కి చేరుకుంటున్న తరుణంలో ఉపాధ్యాయుల కొరత పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఉపాధ్యాయులపై యునెస్కో-టీచర్ టాస్క్ ఫోర్స్ యొక్క ప్రపంచ నివేదిక భయంకరమైన గణాంకాలను బహిర్గతం చేసింది. ఈ కొరత కేవలం సంఖ్య కాదు: ఇది ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను బలహీనపరిచే సంక్షోభం. ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ప్రభావం తీవ్రంగా ఉంది, ఇది పెద్ద తరగతి పరిమాణాలు, అధిక భారం ఉన్న విద్యావేత్తలు, విద్యాపరమైన అసమానతలు మరియు విద్యా వ్యవస్థలపై ఆర్థిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఈ కొరత విద్యా నాణ్యత మరియు యాక్సెస్‌పై చూపే తీవ్ర ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ప్రస్తుత ఉపాధ్యాయులకు ఎంత చెల్లించాలో నిర్ణయించడం లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదా ప్రొఫెషనలైజేషన్ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం అనేది ఏదైనా విద్యా వ్యవస్థకు కీలకమైన ఆర్థిక నిర్ణయాలు. అదనంగా, అయితే, అనేక దేశాలు కొత్త టీచింగ్ పొజిషన్ల అంచనా వ్యయాలకు కూడా కారణం కావాలి. తాజా అంచనాల ప్రకారం, మరియు రాఆఉ లక్ష్యం 4ని చేరుకోవడానికి, అదనపు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం సార్వత్రిక ప్రాథమిక విద్య కోసం జూవి12.8 బిలియన్లు మరియు సార్వత్రిక మాధ్యమిక విద్య కోసం జూవి106.8 బిలియన్లు ఖర్చు అవుతుంది. 2030 నాటికి కొత్త ప్రైమరీ మరియు సెకండరీ టీచింగ్ పోస్టుల వేతనాలను కవర్ చేయడానికి అవసరమైన అదనపు ఫైనాన్సింగ్ వార్షికంగా జూవి120 బిలియన్లకు చేరుకుంటుంది. డెల్లాయిట్ యెస్సె 2023-24 సంవత్సరానికి గాను విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని స్కూళ్లలో దాదాపు 27 కోట్ల మంది విదార్థులు అడ్మిషన్ తీసుకున్నారు.

# పదవున్నా లేకున్నా ప్రజలతో ఉంటా.. ప్రజల్లో ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పదవనేది శాశ్వతం కాదని పదవున్నా లేకున్నా ప్రజలతో ఉంటా, ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాల మరియు దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందచేసారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు. సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంగెం, గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని,వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు. భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు. అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టుమిషన్ లో శిక్షణ ఇప్పించడం







జరుగుతుందన్నారు. అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు. మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగ ఉండేలా పనిచేసుకోవాలని మహిళలకు సూచించారు. త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలలకు కుట్టు మిషన్లు అందచేస్తామన్నారు. అదేవిధంగా ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాలలో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని అన్నారు. మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు. అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు. మీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన వాళ్ళ మల్లి 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్పగా కార్యక్రమ ఏర్పాటుకు కృషి కమిటీ సభ్యులకు అభినందిస్తున్న. జనగామలో ఏర్పాటుచేయాల్సిన కుట్టుమిషణ్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటుచేయడం జరిగింది. ఎవరైతే కుట్టుమిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందుతారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మీకిచ్చిన మిషన్లపై పనిచేస్తూ ఆర్థికంగా పురోగతి సాధించి మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకోసం భూసేకరణలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ఎంతో కృషిచేసారు. ప్రపంచ దేశాల్లోని గొప్ప పేరుగాంచిన పరిశ్రమల ఏర్పాటుకు కేసీఆర్, కేటీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. మీ కేసులకు, కుట్రలకు భయపడే వాళ్ళం కాదన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ, పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, విలువలను కలిగి ఉండాలి

హనుమకొండ, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): క్రిస్టమస్ పండుగనును పురస్కరించుకొని ప్రజాభవన్ లో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యుల నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు. దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోశంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఆ క్రీస్తు



దేవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కార్యదర్శి ఎం.పి. ఆనంద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.వి. రాజు, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్కుమార్, నాయకులు హన్మకొండ కాలబ్, బిషప్ లు డాక్టర్ జోహన్ మార్కండయ్య, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాగ్, డాక్టర్ కొర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ పరిశ్రమ పై ప్రభుత్వానికి ఎలాంటి కోపం లేదు: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. శనివారం మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడారు. మాకు కానీ, మా సీఎం కి కానీ ప్రభుత్వానికి కానీ ఎవ్వరి మీద కోపం లేదు అని స్పష్టం చేశారు. మానవతా దృక్పధంతో వ్యవహరించాల్సి ఉందన్నారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయినారని తెలిసి కూడా బాధ్యాతగా వ్యవహరించలేదని విమర్శించారు. ఘటన జరిగిన తర్వాత బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని తెలిపారు. పోలీసులు హెచ్చరించే వరకు అల్లు అర్జున్ అక్కడ నుంచి వెళ్ళలేదన్నారు. వెళ్ళేటప్పుడు కూడా ఓపెన్ టాప్‌లో వెళ్లడం అభ్యంతరకరమన్నారు. మేము సినీ పరిశ్రమను కూడా కాపాడుకోవాలి శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే కదా? మాకు హీరోల మీద, పరిశ్రమ మీద కోపం లేదు అని స్పష్టం చేశారు.

# క్రిస్మస్ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు


### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీర బ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గాల వారీగా క్రిస్మస్ వేడుకల కమిటీలు,అధికార యంత్రాంగం సమన్వయంతో కలిసి నిర్వహించాలని సూచించారు. చర్చిలలో విద్యుత్ కాంతులతో అలంకరించాలని, ఆలయ ప్రాంగణాలలో శానిటేషన్ నిర్వహించి, త్రాగునీరు అందించాలని సూచించారు. ప్రత్యేక ప్రార్థనలు, కార్యక్రమాల అనంతరం విందు ఏర్పాటు చేయాలని సూచించారు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్



కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, జిల్లా మైనారిటీ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈ భీమ్లా నాయక్, డివిహెచ్ఓ మరియన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ కమిషనర్ మరిపెడ,నరేష్ రెడ్డి, తహసిల్దార్ సైదులు, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెంట్ బాలకృష్ణ, ఫైర్ అధికారి వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆత్మ రక్షణకు కరాటే ముఖ్యం





### జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి

ములుగు జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): మహిళలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి తులా రవి అన్నారు. నేడు శనివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గిరిజన భవన్ లో సీఎం కప్ -2024 క్రీడల్లో భాగంగా కరాటే పోటీలను కరాటే క్రీడల కన్వీనర్ అజ్మీరా రాజు నాయక్ తో కలిసి ప్రారంభించారు. ములుగు జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఇందులో పాల్గొంటున్నారని, పురుషుల విభాగంలో 14-15 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 16-17 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18 సంవత్సరాలు, విద్యార్థినిలు, మహిళలు క్యాడేట్ కేటగిరీలో 14-15 సంవత్సరాలలోపు మరియు జూనియర్స్ 16-17 సంవత్సరాలు లోపు విభాగంలో అలాగే సీనియర్ 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో విజేతలుగా నిలిచిన 21 మందిని జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు.

# ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలన్నారు. లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు. రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1344.57 కోట్లు కాగా ఇప్పటివరకు 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయం తో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం. ఇ,గృహ నిర్మాణా లు, ఎడ్యుకేషన్ రుణాలను క్షుణ్ణముగా సమీక్షించారు. బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణా లను సమీక్షిం చారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని ఆదేశించారు. బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జ రైతు వేదికలల్లో ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలి అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. పట్టణ ప్రాంతములో వీది వ్యాపారులకు రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. విద్యా రుణాలు కూడా అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు.రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి కేంద్రాలు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్ ఎస్ ఈ టి ఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించా న్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు రుణాల వినియోగంలో అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ అలీ బాబా, డి.ఆర్.డి.ఏ., పి.నరేష్, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ నందు ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**– ముఖ్య అతిథిగా కమాండెంట్ ఎం.ఐ. సురేష్ హాజరు**

మామునూర్, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూర్ నాలుగో బెటాలియన్ నందు ప్రపంచ ధ్యాన దినోత్సవం. మామునూర్ నాల్గవ బెటాలియన్‌లో ప్రపంచ మొదటి ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ ముఖ్య అతిథిగా హాజరుఅయ్యారు. ఐక్య రాజ్య సమితి ధ్యానం మరియు దాని ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి జనరల్ అసెంబ్లీ లో డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించిది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ ధ్యానం మనస్సుకు శిక్షణ ఇవ్వడానికి మరియు మానసిక స్పష్టత, భావోద్వేగ ప్రశాంతత మరియు శారీరక సడలింపు స్థితిని సాధించడానికి ఒక వ్యక్తి బుద్ధిపూర్వక, ఏకాగ్రత్త ఆలోచన వంటి పద్ధతులను ఉపయోగించేదే ధ్యానం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు శోభన్, రవి, పురుషోత్తం రెడ్డి, సర్వర్, వెకటేశ్వర్లు, కృష్ణ మరియు ఆఫీసర్స్ మరియు సిబ్బంది ఆర్ట్ అఫ్ లివింగ్ టీచర్ భాస్కర్, వాలంటీర్లు పాల్గొన్నారు.





# మంగంపల్లిలో ఇంద్రమ్మ ఇండ్ల సర్వే

**– అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు**

**– గ్రామ మాజీ రైతు కమిటీ అధ్యక్షులు వెంకట్రామారెడ్డి**

పెద్దమందడి, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా శనివారం మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఇంటింటి సర్వే నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ మాజీ రైతు కమిటీ అధ్యక్షులు వెంకట రామారెడ్డి నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ సర్వలో అధికారంతో ఇంటింటికి పాల్గొని సర్వేపించారు. ఈ సందర్భంగా గ్రామ రైతు మాజీ కమిటీ అధ్యక్షులు వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో సరస కలిగిన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇవ్వడం జరుగుతుందని అన్నారు సర్వే ఆంజనేయులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు గ్రామంలోని 150 ఇంద్రమ్మ ఇండ్లు గుర్తించగా ఇప్పటివరకు 116 ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిర్వహించడం జరిగిందన్నారు గ్రామంలోని బజ్జల కోసం హైదరాబాదుకు వెళ్ళిన కూడా ఇందిరమ్మ ఇండ్లు సరళలో పాల్గొనాలన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గణిత శాస్త్ర దినోత్సవం

ములుగు, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): భారత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినమైన డిసెంబర్ 22 ను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అధ్యక్షత వహించి శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని కొనియాడారు. అతి చిన్న వయసులో అద్భుత మేధాసంపత్తి కలిగి భారత గణిత శాస్త్ర పరిశోధనలో కీలక భూమిక వహించిన వ్యక్తి రామానుజన్ అని పేర్కొన్నాడు. అతనిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అవలిసించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22 న తమిళనాడులో జన్మించిన రామానుజన్ గణితంలో అనేక పరిశోధన లు చేసి భారత గణిత శాస్త్రానికి బీజం వేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. అతను చేసిన పరిశోధనలు నేటి విద్యార్థులకే కాకుండా పరిశోధకులు కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచి ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపాడు. కళాశాల ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కవిత మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ చేసిన పరిశోధనలు సదా ఉపయోగకరమైనది అని వాటిని అనుసరిస్తూ యువత ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే. సరిత, డాక్టర్ బి. జగదీష్ ఆర్. తేజులత, టి. శ్రీను, మొహమ్మద్ మౌలానా, టి. అనిత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి. నవీన్, నాన్ టీచింగ్ సిబ్బంది కె, లక్ష్మి, షరీఫా వి. ఐలయ్య, ఎస్. రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# పౌష్టికాహారం, పోషకాలపై అవగాహన తప్పనిసరి

**జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): పౌష్టికాహారం, పోషకాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. శనివారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత మేళను ప్రారంభించి, విద్యార్థులతో సంభాషించారు. 10 మంది (తల్లి దండ్రులు లేని లేదా సింగిల్ పేరెంట్ కలిగిన) పూర్వ విద్యార్థులు, స్కూలు టీచర్లు దాతలుగా ఇచ్చినటువంటి సైకిళ్ళను బాలికలకు పంపిణీ చేశారు. SSC విద్యార్థులు 87 మందికి లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని, తల్లిదండ్రు లకు ఉపాధ్యాయులు పండ్లు, కూరగాయల్లో ఉండే పోషకాల పై అవగాహన కల్పించారు. అలాగే, ప్రచార కరపత్రాల ద్వారా వాటి అవసరాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులకు పరిచయం చేశారు. అంతేకాక తల్లిదండ్రులు తీసుకొచ్చిన ఆహారం ప్రత్యేకతలు, వాటి తయారీ విధానం, అందులోని పోషక విలువలను వారితోనే చెప్పించారు. ఆపై ప్రశ్న, జవాబుల రూపంలో ఆ విశేషాలను అందరూ తెలుసుకునేలా స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. తరువాత విద్యార్థుల ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యమంలో డిఎస్ఓ అప్పారావు, డోర్నకల్ మున్సిపల్ చైర్ మెన్,వైస్ చైర్మెన్, వార్డ్ కౌన్సిలర్ తో పాటు దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# గణిత మేధావికి ఘన నివాళి







హనుమకొండ, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలో శనివారం గణిత విభాగం ఆధ్వర్యంలో గణిత మేధావి రామానుజన్ 137వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ గణితంలో అపారమైన మేధా సంపత్తి గల వ్యక్తి రామానుజన్, రామానుజన్ మ్యాజిక్ స్క్వేర్స్ ప్రత్యేకత, గణిత విద్యార్థులు ఒక లాజిక్ తో సమస్యలను సాధిస్తారని అన్నారు. ముఖ్య అతిథి గణిత విభాగం విశ్రాంతి ఆచార్యులు ఎస్ ఎస్ వి ఎన్ శర్మ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్, క్రిప్టోగ్రఫీ, నానో సైన్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మోసాలు గురించి తెలిపారు. పాలకమండలి సభ్యులు చిర్ర రాజు మాట్లాడుతూ గణితం మానవ మేధస్సును పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడుతూ సైన్స్ విభాగాలలో గణితానికి ఎక్కువగా డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత గణిత విభాగం ఇంచార్జ్ అధిపతి డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి చిన్న వయసులో గణితంలో అపారం మేధావిగా గుర్తింపు పొందిన వ్యక్తి రామానుజన్ అని అన్నారు. వ్యాసరచన కార్యక్రమంలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం, మెమొంటోతోపాటు ఆచార్య రాధాకృష్ణ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆర్థిక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ మంజుల, డాక్టర్ రమాదేవి, డాక్టర్ పరహా ఫాతిమా, డాక్టర్ జోష్న, డాక్టర్ లింగయ్య, డాక్టర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి

**– హోం మంత్రి అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధం**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

సూర్యాపేట, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధమని అతనిని వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారంసూర్యాపేట జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ సిపిఐ జిల్లా ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని అది సమానత్వం, స్వాతంత్రం సామాజిక మార్పు కోసం జరిగిన విప్లవానికి ప్రతీక అని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని, అదేవిధంగా దాని ఆనవాలు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులను మైనార్టీలను ప్రశ్నించే వాళ్లను అణిచివేస్తూ హిందుత్వ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. దళితులు బడుగు బలహీన వర్గాలు నేడు దేశంలో స్వేచ్ఛ వాయువులను పిలుస్తుందంటే కేవలం అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కు తప్ప ఏ దేవుడు ఇచ్చింది కాదని అన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. లేకపోతే రాబోయే కాలంలో దళిత, బహుజనులు, మైనార్టీలు,ప్రశ్నించే వారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, తిరుమల మండల కార్యదర్శి ఖమ్మం పాటీ రాము, పట్టణ కార్యవర్గ సభ్యులు రెగ్గటి లింగయ్య, ఎండి పాషా, నాయకులు పొదిల లింగయ్య, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# అసంపూర్తిగా మిగిలిన బీటీ రోడ్డు

**– నిధుల కొరతా! అలసత్వమా?**

**– ఉత్సవ విగ్రహాల సంబంధిత అధికారులు**

**– తప్పుని తిప్పలు**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు**

**– తహసీల్దార్ ఆఫీస్ ముందు బీజేపీ ఆద్వర్యం లో ధర్నా**

**– బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబి రాజు అసెంబ్లీ కన్వీనర్ రమేష్ మండల అధ్యక్షుడు దశరథ్**

దేవరకద్ర ప్రతినిధి,డిశంబర్21(తీన్మార్ న్యూస్)

రోడ్డు మధ్యలోనే నిలిపివేయడంతో కాంట్రాక్టర్ అసమర్థత లేక అధికారుల చేతివాట వ్యవహారమా ? అని ప్రజలు మాట్లాడుకుంటున్నారని, నిధుల కొరతా! అలసత్వమా ..? రహదారుల నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాయకులు చెప్పుకొస్తున్నారు. కానీ అవేం లేకుండా రహదారుల నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబి రాజు,అసెంబ్లీ కన్వీనర్ రమేష్,మండల అధ్యక్షుడు దశరథ్ ఆరోపణలు చేశారు. ఈ మేరకు శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండల కేంద్రం నుంచి ఉంధ్యాల వరకు బీటీ రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో తహసీల్దార్ ఆఫీస్ ముందు బీజేపీ ఆద్వర్యం లో ధర్నా ! చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీసీ కుంట నుంచి ఉంధ్యాల వరకు 5కిలోమీటర్ల 200 వందల మీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు పీఎం జిఎస్ వై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద మంజూరైన మూడు సంవత్సరాలు మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. 3 కోట్ల యాభై లక్షలు నిధులు మంజూరైన రోడ్డుపనులు 2021 సంవత్సరం లో ప్రారంభించారని,కానీ 2023 లో పనులు కంప్లీట్ కావాలని అగ్రిమెంట్ ఉన్న కూడా అధికారుల నిర్లక్ష్యం మరియు కాంట్రక్టర్ నిర్లక్ష్యం తో ఇంకా కిలోమీటరు న్నరా రోడ్డు %ఉ% డ్యామేజ్ ప్యాచ్ లు మిగిలి ఉన్నాయని ఆరోపణలు చేశారు. కురుమూర్తి జాతరకు వచ్చే వేలాది మంది భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని కోరారు. మండలానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున పెండింగ్ లో ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీసీ కుంట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ఆద్వర్యం లో ధర్నా నిర్వహిస్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాము,జిల్లా కార్య వర్గ సభ్యులురాములు, నరసింహ, మహేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్ , మండల ఉపాధ్యక్షుడు బాలచంద్రుడు,కార్యదర్శి డి.రుతుకుమార్ గౌడ్,దళిత మోర్చ జిల్లా నాయకుడు చంద్రుడు, బాలస్వామి, బాలచందర్, చిట్టెన్న, శ్రీను పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి


**– డిసెంబర్ 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మె**

దేవరకద్ర, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతి సిబ్బందిని పర్మినెంట్ చేసి తక్షణమే వేతనాలు పెంచాలని,కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27,28న రెండు రోజులపాటుగా టోకెన్ సమ్మెను జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కేటగిరిల వారీగా వేతనాలు పెంచి కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని సూచించారు. గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని తెలిపారు. పలు సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని నిక్సన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మధు,రాములు, జాంగిర్, రవి, శ్రీనివాస్‌లు, ఖాదర్, చంద్రయ్య,తిరుపతయ్య,చెన్నయ్య,లక్ష్మీ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి కాపాడాలని తహసీల్దార్ కి వినతి

సూర్యాపేట, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లో పత్తేపురం గ్రామ రెవిన్యూ శివారులోని సర్వేనెంబర్ 94,95,96,97,98 నందులో గల ప్రభుత్వ భూమి మరియు ఎన్ఎస్పి ఆధీనంలోని భూమిని కాపాడాలని ఎమ్మార్పిఎస్ నాయకులు శనివారం మండల తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి చేపల చెరువు తొవ్వి వ్యాపారం చేస్తున్నారని,మరల కోళ్ల ఫారం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని అట్టి ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు నిర్ణయించి ఆ గ్రామంలోని భూమి లేని నిజమైన అర్హత గల నిరుపేద ప్రజలకు పంచి వ్యవసాయ భూమిగా ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, జిల్లా నాయకులు యడవెల్లి చంద్రయ్య, మంద కాంతయ్య, చిలకరాజు నాగరాజు, ఇంజమూరి రాజేష్, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.






# పబ్లిక్ అడ్, హెచ్ఆర్ఎం విభాగంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే
- విభాగాధిపతి ప్రొ. పెదమల్ల శ్రీనివాసరావు







హనుమకొండ కేయు, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసినటువంటి కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్. చిర్రా రాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమ విధిగా భావిస్తూ మొక్కల పెంపకాన్ని చేపడుతూ విశ్వవిద్యాలయాన్ని పచ్చదనంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు , పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లోఉత్తమ ప్రతిభ కనబర్చాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






వరంగల్ జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియం లో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెపుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సమీనా

- విద్యార్థిని సన్మానించిన కళాశాల అధ్యాపక బృందం



ఆత్మకూర్, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ రెండవ సంవత్సరం హెచ్ ఈ సి విద్యార్థి సమీనా బేగం వాలీబాల్ క్రీడాలో రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రోజు కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల లక్షల విద్యార్థులు ఆ విద్యార్థిని ఘనంగా సన్మానించారు. అనంతరం నగదు ప్రోత్సహం అందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి సీనియర్ లెక్చరర్ విశ్వేశ్వర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాఘవేందర్రావు అధ్యాపకులు సునీత శ్వేతా పావని చైతన్య రాణి బుచ్చయ్య రామన్ గౌడ్ బాలకృష్ణ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

## పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య



జనగామ జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనలతోనే ఎంపీగా మీ ముందు ఉన్నానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులుపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం సిగ్గు చేటని వెల్లడించారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదర సోదరిమనులకు మరోసారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, క్రిస్టియన్ మత పెద్దలు, పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణం గా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయ మని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకో వాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి మరియు కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత, ధ్యాన దినోత్సవాలు..

- వన్నాల శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు



గోవిందరావుపేట: సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నట్టు పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వన్నాల శ్రీనివాస్ తెలిపారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన పిదప ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. గణితశాస్త్రం నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని,గణిత శాస్త్ర జ్ఞానం లేకుండా మనిషి మనుగడ సాధ్యపడదని పేర్కొన్నారు. అనంతరం గణితశాస్త్ర సంబంధిత పోటీలైన స్పీడ్ మ్యాస్, క్విజ్, గణిత సామాగ్రి తయారీ, రంగోలి,గణిత ప్రయోగశాల పరిశీలన, గణిత పదజాల పోటీ, వేగంగా ఎక్కాలు రాయడం, ఉపన్యాస పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు ధ్యానంతో మానసిక సమస్యలు దూరమవుతాయని, చెడు అలవాట్లకు దూరంగా మానసిక ఒత్తిడి లేకుండా మంచి క్రమశిక్షణతో చదువుల్లో రాణించడానికి అవకాశం ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ చేతుల మీదిగా విజేతలైన విద్యార్థులకు బహుమతు లను అందించి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కె.జయశ్రీ, కె.చంద్రారెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు కె .జ్యోతి ,డి.సమ్మయ్య, షేక్ హాజీ నూరాని ,ఎం హేమలత, జి.కనకయ్య, డి రాజయ్య జి.శారద, లక్ష్మి జి.రవికుల శేఖర్,టీ నరేందర్ పీహెచ్ వెంకటేశ్వర్లు , ఝాన్సీ పాల్గొన్నారు.

# పేదలకు స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దిగ్గీ చిరంజీవి..
- ఇండ్లు లేని నిరుపేదలతో నిరసన



తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలలను పంచిచ్చి పేదలకు ఇల్లు కట్టియాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇండ్ల పట్టాలిచ్చి, లబ్ధిదారులకు పంచయకుండా ఖాళీగా ఉన్న కాటాపూర్ ఇండ్ల స్థలాల భూమిలో పేదలతో కలిసి ఎర్రజెండాలతో నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 గత సంవత్సరం పేదలకు ప్రభుత్వం 106 నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారని, వాటిని ఇప్పటివరకు పంచి ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి లబ్ధిలోకి ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఆచరణలో సాధ్యం కాలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో నైనా (ఇప్పటికైనా) అధికారులు స్పందించి వారం లోగా పట్టాలిచ్చిన పేదలకు ఇంటి స్థలాలను పంచి, అందులో గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లను కట్టియాలని డిమాండ్ చేశారు. లేదంటే జనవరి మొదటి వారంలో ఎర్రజెండాలు పాతి, పేదల ఆధ్వర్యంలోగుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) కార్యదర్శి సభ్యుడు చిట్టినేని శ్రీను, కాటాపూర్ సహాయ కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కాటా నర్సింగరావు, గిరిజన సంఘం మాజీ నాయకులు బాబురావు, మహిళలు లంజపెల్లి రేణుక, మడిపెల్లి భాగ్య, లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు ..




తాడ్వాయి : సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విరామం సమయంలో కాటాపూర్, నార్లపూర్, తాడ్వాయి, ఇందిరానగర్, మేడారం, ఎలుబాక మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారికి సానుభూతి తెలిపి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ తేడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుడు హెూదాలో ప్రస్తుతం సీఎం హన్మకొండలో ఏకశిలా పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి పక్ష పార్టీ నాయకుడిగా ఉద్యోగులతో మాట్లాడిన రేవంత్ రెడ్డి తాము అధికారులకు వస్తే టీ తాగేంత సమయంలో సమస్యలు పరిష్కరిస్తారని అన్నారని అన్నారు. విద్యాశాఖకు బడ్జెట్లో పదిహేను శాతం నిధులు ఇస్తామని కేవలం 7.4% కేటాయించడం 25 వేల మెగా డిఎస్సి అని సభ్యత తగ్గించడం పచ్చి మోసం అన్నారు. గత పది రోజులుగా సమకశిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు వారిని రెగ్యులరైజ్ చేయాలని,మినిమం టైమ్స్ కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి పొందాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్ లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం: నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంత వాసులకు స్వయం ఉపాధికి ఆర్సిఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలతో ఎన్నో బాధలు పడి, ధైర్యంగా నిలదొక్కుకున్నామన్నారు. నైపుణ్య కార్యక్రమం ద్వారా జీవన రీతిని, పద్ధతిని మార్చుకోనుటకు అవగాహన కలుగుతుందన్నారు. మహిళలు కుట్టుమిషన్, హోమ్ నర్సింగ్, ఇస్తరాకులు, కప్స్, క్యాండీల్స్, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ తదితరాల్లో నైపుణ్యం పొంది, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నారు. మనం అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ బాగుంటే, నేనూ బాగుంటాను అనే భావన రావాలన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన మహిళలను సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదల్లో ఇండ్లు కొట్టుకుపోవడం, తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందని, ఇండ్ల నిర్మాణానికి మహిళలు కోరగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నట్లు, మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి పథక లబ్ధి చేకూర్చనున్నట్లు, దశల వారిగా అర్హులందరికి ఇండ్లు మంజూరులు జరగనున్నట్లు తెలిపారు. కాలనీల్లో రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హోమ్ ను సందర్శించారు. ఆశ్రమంలో అనాథలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు . వరదల వల్ల దెబ్బతిన్న భవనాలు పరిశీలించారు. నీరు సాఫీగా వెళ్లిపోయేలా కార్యాచరణ చేయాలన్నారు. నష్టానికి ప్రభుత్వం నుండి సహకారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార జర్నల్, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

**- ఆర్టిజన్స్ సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి**

**- సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రమేష్**

**- విద్యుత్ సౌధ వద్ద నిరసన**




బంజారాహిల్స్: తొలగించిన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టిజన్స్‌పై అసెంబ్లీలో చర్చ జరిపి ఉపాధి కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధి కోల్పోయిన విద్యుత్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కమిషనర్ ఇచ్చిన జీవో 11 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. వారిని రెవెన్యూ, ఎస్సీ, ఇతర శాఖలలో నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కోల్పోయిన విద్యుత్ బిల్ కలెక్టర్లను ఆదుకోవడంతోపాటు వారికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై విద్యుత్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆగస్టు ఆరో తేదీన వినతిపత్రం అందజేశామని చెప్పారు. అంతకుముందు విద్యుత్ సీఎండీకి ప్రజావాణిలో సైతం వినతిపత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యోగులు కష్టపడి గ్రామ గ్రామం తిరిగి బిల్లులు వసూలు చేసుకొస్తేనే సంస్థ ముందుకు సాగిందన్నారు. సంస్థలో ఉన్నత స్థానంలో ఉన్న ఉద్యోగులు ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, సోమేశ్, రాజేశ్వరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రుల పై వాహన యజమానులపై కేసులు.

**ఎస్పి అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ విషయంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 285 వాహనాలు సీజ్. తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు తప్పవు, జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మైనర్ మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 285 వాహనాలు సీజ్ చేసి,పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించ వద్దని,దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేండ్ల లెప్రసీ సర్వేల డబ్బులు చెల్లించాలి

**- ఆశా వర్కర్లను కేంద్రం పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ డిమాండ్**

**- సిద్దిపేటకు ఆశాల బస్సు జాతా**




సిద్దిపేట అర్బన్: ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, రెండేండ్ల క్రితం లెప్రసీ సర్వే చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ డిమాండ్ చేశారు. ఆశా కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆశా వర్కర్ల బస్సుజాతా శుక్ర వారం సిద్దిపేటకు చేరుకుంది. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చమన్, పాత బస్టాండ్ నుంచి ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఏఎన్సీ బీపీ, షుగర్ టెస్టుల టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, గత 20 ఏండ్ల నుంచి ఆశాలు ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో భాగంగా పనిచేస్తున్నారన్నారు. వీరంతా నిరంతరం పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో, ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్యను పెంచడంలో ఆశాలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్నా ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికీ గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు పనిభారం మరింత పెంచుతూ పారితోషకాలు లేని పనులు చేయిస్తూ వెట్టి చేపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం, పండుగలు, అనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆశాలకు సెలవులు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఆశాల ఆరోగ్యం దెబ్బతిని చివరికి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. బస్సు యాత్రలో ఆశా రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీలాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ, అధ్యక్షులు మంజుల, నాయకులు భాగ్యలక్ష్మి, లక్ష్మి, యాదలక్ష్మి, బాలమని, అరుణ, రేణుక, భాగ్య, కవిత, లక్ష్మీ, శోభ, రజిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పర్చాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని,నిర్దేశిత లక్ష్యంలో 67.51% రుణాలు మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీలు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించా రు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి, లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

**- మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి**

**- మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలి : సామాజిక, ప్రజాసంఘాల నేతల డిమాండ్**

**- ట్యాంక్ బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన**

**- రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు**




హిమాయత్‌నగర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హొం శాఖ మంత్రి అమిత్ షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక, ప్రజాసంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అమిత్‌షా వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్త నిరసనలు కొనసాగుతున్నాయి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు దహనం చేశారు. శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకుని నిరసన చేపట్టారు. అమిత్ షా ఖబడ్దార్.. అంబేద్కర్ జిందాబాద్.. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణజ్యోతి, మల్లు లక్ష్మీ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవి.రమణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు తన అహంకారాన్ని తేటతెల్లం చేస్తున్నాయన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు అంబేద్కర్‌పై చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, విద్వేషాలకు అమిత్ షా కారకుడని విమర్శించారు. అమిత్‌షాను బర్తరఫ్ చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఎం.దశరథ్, బి.సుబ్బారావు, సీఐటీయు రాష్ట్ర నాయకులు ఎస్.వి.రమ, వంగూరి రాములు, వివిఎస్.రావు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మా నాయక్, బాలు నాయక్, ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు పి.ఆశయ్య, ఉడుత రవీందర్, వనం శాంతి కుమార్, జి.నరేష్, మల్లేశం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పని పద్మ, ఆర్.ఆంజనేయులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎండీ.జావేద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు లెనిన్, గువేరా పాల్గొన్నారు.

# ఈ ప్రిన్సిపల్ మాకు వద్దు

**- గురుకుల విద్యార్థుల ధర్నా**

**- అదనపు కలెక్టర్ హామీతో ధర్నా విరమణ**




జోగిపేట: ప్రిన్సిపల్ మాకు వద్దంటే వద్దు అంటూ అందోల్ గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం ఉదయం పాఠశాల మెయిన్ గేటు ముందు ధర్నాకు దిగారు. ప్రిన్సిపల్ సద్గుణ మేరీ గ్రేస్ పై విద్యార్థులు పలు ఆరోపణలు చేశారు. ఆమె సొంత కారును కడిగించుకోవడం, ఆమె పర్సనల్ రూమ్ శుభ్రం చేయించుకోవడం, ఆమె తిన్న ప్లేటు కడిగించుకోవడం, అకారణంగా తిట్టడం వంటి ఆరోపణలతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఆకారణంగా పిడిని, ఇతర కాంట్రాక్టు లెక్చరర్లపై వేటు వేస్తున్నారని, దీంతో మాకు సిలబస్ ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. ధర్నా వద్దకు సీఐ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది అక్కడికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఆర్డీఓ పాండు, తహశీల్దార్ విష్ణు సాగర్, ఉపా తహశీల్దార్ మధుకర్ రెడ్డిలు విద్యార్థుల వద్దకు వచ్చి వారు చెప్పిన విషయాలను విని సముదాయించే ప్రయత్నం చేశారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య విద్యార్థుల ధర్నా వద్దకు వచ్చి వారికి మద్దతు పలికారు. ప్రిన్సిపాల్ వైఖరిపై జిల్లా అధికారులకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాలు విరమించి లోనికి వెళ్లారు. విద్యార్థుల ధర్నాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో జిల్లా అదరపు కలెక్టర్ చంద్రశేఖర్ పాఠశాలకు వచ్చారు. విద్యార్థులు, ప్రిన్సిపల్ తో వేరువేరుగా మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీని ఇచ్చారు.

# పేదలకు స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

**- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దిగ్గీ చిరంజీవి..**

**- ఇండ్లు లేని నిరుపేదలతో నిరసన**

తాడ్వాయి :ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలలను పంచిచ్చి పేదలకు ఇల్లు కట్టియాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇండ్ల పట్టాలిచ్చి, లబ్ధిదారులకు పంచయకుండా ఖాళీగా ఉన్న కాటాపూర్ ఇండ్ల స్థలాల భూమిలో పేదలతో కలిసి ఎర్రజెండాలతో నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 గత సంవత్సరం పేదలకు ప్రభుత్వం 106 నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారని, వాటిని ఇప్పటివరకు పంచి ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి లబ్ధిలోకి ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఆచరణ లో సాధ్యం కాలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో నైనా (ఇప్పటికైనా) అధికారులు స్పందించి వారం లోగా పట్టాలిచ్చిన పేదలకు ఇంటి స్థలాలను పంచి, అందులో గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లను కట్టియాలని డిమాండ్ చేశారు. లేదంటే జనవరి మొదటి వారంలో ఎర్రజెండాలు పాతి, పేదల ఆధ్వర్యంలోగుడిసెలు వేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) కార్యదర్శి సభ్యుడు చిట్టినేని శ్రీను, కాటాపూర్ సహాయ కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, కార్యదర్శి కాటా నర్సింగరావు, గిరిజన సంఘం మాజీ నాయకులు బాబురావు, లంజపెల్లి రేణుక, మడిపెల్లి భాగ్య, ఇల్లందుల లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులను ,పెండింగ్ లో ఉన్న బదిలీలను సత్వరమే పూర్తి చేయాలి

### టీజీఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు

హైదరాబాద్: పదోన్నతి ప్రతి ఉద్యోగి హక్కు అని,ఖాళీలను గుర్తించి అర్హత గల వారికి పదోన్నతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కోరింది. ఈ మేరకు టీజీఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావుకు నేతృత్వంలో ఉద్యోగుల బృందం శాంతికుమారితో భేటీ అయ్యి ,వినతిపత్రం సమర్పించింది, ప్రజాపాలన లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో ,ఫలితాలను సాధించడంలో ,విజయోత్సవాల నిర్వహణలో ఉద్యోగులు నిబద్ధతతో పాల్గొన్నట్టు అని గుర్తు చేశారు .ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.పదోన్నతుల ప్యానల్ సంవత్సరాన్ని సెప్టెంబర్ నుండి మరుసటి ఏడాది ఆగస్టు వరకు నిర్వహిస్తారని,పలు శాఖలు సీనియార్టీ జాబితాలు తయారు,ఖాళీలను గుర్తించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు .పరిపాలన సౌలభ్యం వేగవంతం కోసం ప్రభుత్వం పదోన్నతులను ప్రతి ప్యానల్ సంవత్సరాన్ని నిర్వహించి పూర్తి చేయాలని కోరారు . లోకసభ ఎన్నికల ముందు ఉద్యోగుల అంగీకారం ,కౌన్సెలింగ్ లేకుండా యం పి డి ఓ లను సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని ,మళ్లీ వారిని పూర్వ స్థలాలకు తిరిగి బదిలీ చేయాలని కోరారు .తీవ్రమైన పని భారం ,గ్రూప్ 1 కేడర్ లో నియమితులై గత 18 సంవత్సరాలుగా ఏలాంటి పదోన్నతి లేకుండా ఉంటున్నారని ,వీరికి స్పష్టమైన జాబ్ చార్ట్ మరియు పదోన్నతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు . జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అన్ని ప్రధాన ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వాలని,దీని వలన ఉద్యోగుల మౌలిక సమస్యల పరిష్కారానికి ఒక వేదిక అవుతుందని సూచించారు .సి పి యస్ రద్దు ,ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు విధానం అమలు ,కారుణ్య నియామకాలు చేపట్టడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ,తద్వారా ఉద్యోగ కుటుంబాలు మానసిక శారీరక ఆరోగ్య సంతోషాలకు మూలం అవ్వాలని విజ్ఞప్తి చేశారు .ఉద్యోగులు ద్విగుణీకృత ఉత్సాహంతో ప్రజా పాలన వారధులుగా పని చేస్తారని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలసిన వారిలో టి జి ఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,టి జి ఓ రాష్ట్ర నేతలు శ్రీనివాస మూర్తి ,ఆస్నాల శ్రీనివాస్ ,రంగారెడ్డి అధ్యక్షుడు డాక్టర్ రామారావు ,సిద్దిపేట అధ్యక్ష్యుడు డాక్టర్ శ్రీరామ్ రెడ్డిలతో పాటు పలు ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎంబీబీఎస్ చదివిన వారంతా లోకలే..

హైదరాబాద్: తెలంగాణలో పీజీ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. స్థానికత నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను న్యాయ స్థానం రద్దు చేసింది. ఎంబీబీఎస్‌లో స్థానిక కోటా కింద రాష్ట్రంలో ప్రవేశాలు పొందిన వారే.. పీజీలోనూ స్థానిక కోటా రిజర్వేషన్లకు అర్హులు అని కోర్టు స్పష్టంచేసింది. ఇతర రాష్ట్రాలకు చెందినవారు తెలంగాణలో ఎంబీబీఎస్ చదివినంత మాత్రాన పీజీలో స్థానిక కోటా వర్తించదంటూ తెచ్చిన జీవో 148, 149లను హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసినవారికి ఇకపై పీజీలో స్థానిక కోటా పరిధిలోనే ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. అదేవిధంగా తెలంగాణలో స్థానికులై ఉండి.. రాష్ట్రం వెలుపల ఎంబీబీఎస్ చదివిలన, ఇన్ సర్వీసు(తెలంగాణలో సివిల్ సర్జన్లుగా చేస్తున్న) అభ్యర్థులకు సైతం రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది. తెలంగాణలో విద్యకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేసింది. 2021 పీజీ మెడికల్ ప్రవేశాల నిబంధన 8కి సవరణ చేసి ఈ ఏడాది అక్టోబరు 28న ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 148, 149లను సవాలు చేస్తూ హైకోర్టులో 90కిపైగా పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ప్రస్తుత పిటిషనర్లలో దాదాపు అందరూ ఏపీ, రాజస్థాన్‌లలో ఎంబీబీఎస్ పూర్తిచేసినవారే ఉన్నారు. వీరితోపాటు చైనా తదితర దేశాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసి తెలంగాణలో ఇన్ సర్వీస్ అభ్యర్థులుగా సేవలందించినవారు కూడా.. తమను స్థానిక కోటా కింద తిరస్కరించడంపై పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి తాజాగా 106 పేజీల తీర్పును వెలువరించింది. రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించాలని కానీ.. మార్చాలని కానీ రాష్ట్రపతిని ప్రభుత్వం కోరలేదు. ఈ క్రమంలో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 95 మేరకు.. తెలంగాణలో రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించవన్న వాదన అంగీకారయోగ్యం కాదు. ఆ చట్టంలోని సెక్షన్ 101 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అన్వయించుకోలేదనే వాదన సరికాదు. అందువల్ల చదువులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు రాష్ట్రానికి వర్తిస్తాయి.స్థానికత ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న విధానం పూర్తిగా తొలగించాల్సింది కాదు. పీజీ కోర్సుల్లో స్థానికత ఆధారంగా ప్రవేశాలు కల్పించే వెసులుబాటు ఉంది. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. నాన్-లోకల్ కేటగిరీలో రాష్ట్రంలో ఎంబీబీఎస్‌లో చేరినవారు స్థానిక కోటా కింద పీజీలో ప్రవేశాలకు అర్హులుకాదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నుంచి ఇంటర్ వరకు రాష్ట్రంలో చదివినవారికే స్థానిక కోటా కింద ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు లభిస్తాయి. వారికే పీజీ ప్రవేశాల్లో స్థానిక కోటా కింద అర్హత లభిస్తుందన్న వాదన చట్టవిరుద్ధం. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాలుగేళ్లు స్థానికంగా చదువుకున్నట్లయితే స్థానిక అభ్యర్థిగా పరిగణించాలి. ప్రభుత్వ జీవోలు రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధం. రాష్ట్ర విద్యాసంస్థల నియంత్రణ చట్టంలోని సెక్షన్ 3(2)కు సైతం విరుద్ధం. 2021 చట్టంలోని నిబంధన 8 ఇన్ సర్వీసు అభ్యర్థులకు పూర్తిస్థాయి నిషేధం కల్పించలేదు. ఇందులో నిబంధన 1, 6, 8ల మధ్య తేడాలేదు. ఒకసారి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమయ్యాక నిబంధనలను సవరించడం సరికాదు. ఈ కారణాలతో జీవో 148, 149లను కొట్టివేస్తున్నామని తీర్పులో ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు వెలువరించిన స్థానికత తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ప్రభుత్వ జీవోలపై విద్యార్థులు కోర్టును ఆశ్రయించడంతో రాష్ట్రంలో కాళోజీ వర్సిటీ పీజీ ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటివరకూ వెలువరించలేదు. విద్యార్థుల మెరిట్ జాబితా కూడా పెండింగ్‌లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయంతో రాష్ట్రంలో పీజీ కౌన్సెలింగ్ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. హైకోర్టు తీర్పుపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను వివరణ కోరగా ఏజీ న్యాయ సలహాతో ముందుకెళ్తామని తెలిపారు.

# మాకో ఇల్లు కావాలి

### పొలిటికల్ సినిమా స్టార్ట్..

హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ.. తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 82,82,332 అప్లికేషన్లు అందాయి. భారీ సంఖ్యలో దరఖాస్తులు రావటంతో వీటి వడపోత ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ గా మారింది.

# పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత

హైదరాబాద్: వన మహోత్సవం -2024 కార్యక్రమంలో భాగంగా బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ వెనుక భాగం లో గల లింక్ రోడ్డు ప్రాంతంలో పెద్దయెత్తున చేపట్టే ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, కార్పొరేటర్ సీఎన్ రెడ్డీ, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ,అటవీ శాఖ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుంది. యావత్ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి పౌరుడు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సంకల్పం తీసుకోవాలి. రాబోయే కాలంలో హైదరాబాద్ ను కాలుష్యం నుండి రక్షించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడింది ..వలస పోయి వేరే దగ్గర బతుకే పరిస్థితి ఉంది. హైదరాబాద్ అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.కాలుష్యాన్ని నివారించడానికి వాహనాలకు ఈవీ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ నగరంలో అన్ని వాహనాలు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఆటోలు ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తాం. కాల పరిమితి పూర్తి చేసుకున్న జీహెచ్ఎంసీ వాడే వాహనాలు స్క్రాప్ కి ఇచ్చి ఈవి వెహికిల్ గా మారుస్తాం. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. చెట్లు చాలా అవసరం సామాజిక బాధ్యత గా రోజు వారి కార్యక్రమాల్లో మొక్కలు నాటడం పెంచడం చేసుకోవాలి. ప్రజలందరికీ విజ్ఞప్తి వాతావరణాన్ని కాపాడడానికి..పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు.

# పాలమూరు గులాబీలో కుమ్ములాటలు

మహబూబ్ నగర్: మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ పాలిటిక్స్ విచిత్రంగా తయారయ్యాయి. అక్కడ బీఆర్ఎస్ రాజకీయాలు ప్రజలకు కాదు.అసలు పార్టీ శ్రేణులకే అర్థం కావడం లేదంట. ఎన్నికల ముందు పార్టీ కార్యక్రమాలు అంటే ఎంతో హడావిడి ఉండేది. ఇప్పుడు అసలు పార్టీ జిల్లా అధ్యక్షుడితో పాటు, మాజీ ఎమ్మెల్యేలు ఎవరు పెద్దగా ఆక్టివ్‌గా లేరని క్యాడర్ లో చర్చ నడుస్తోంది. ఇక జిల్లా కేంద్రంలో అయితే ఆ పాలిటిక్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా కనిపిస్తున్నాయి. పార్టీ సొంత నిధులతో నిర్మితమైన జిల్లా కార్యాలయం ఎన్నికల్లో ఓటమి తర్వాత నిరుపయోగంగా మరిందనుకుంటే? కొత్తగా మరో కార్యాలయం తెర మీదకు వచ్చింది.మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యాలయం ఎన్నికల తర్వాత ప్రమోషన్ పొందింది. అందుకేనెమో ఇప్పుడు ఏకంగా జిల్లా పార్టీ కార్యాలయం అని స్టికర్ మార్చేసుకుంది. .. వాస్తవానికి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద ఒకరో ఇద్దరు కూడా కనిపించేవారు కాదు. అదే టైంలో న్యూ టౌన్ లో ఉన్న నియోజకవర్గ కార్యాలయంలోనే కార్యకర్తలు, నాయకుల సందడి కనిపించేది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ నిత్యం ఇదే కార్యాలయానికి రావడం, కార్యక్రమాలు నిర్వహించి హడావుడి చేశారు?.అనంతరం ఎంపీ ఎన్నికల్లోను అదే తరహా పార్టీ కార్యక్రమాలు నిర్వహించే వారు..అంతవరకు అంతా బాగానే ఉన్నా? అకస్మాత్తుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి జిల్లా పార్టీ కార్యాలయంగా పేరు మార్చడం గులాబీ క్యాడర్ లో చర్చనీయాంశం అయింది. జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున సొంత భవనం నిర్మంపచేసి?. జిల్లా పార్టీ కార్యాలయం అందులో ఏర్పాటు చేసి ఆ భవనాన్ని స్వయంగా కారు పార్టీ అధినేత కేసీఆరే ప్రారంభించారు? అలాంటి జిల్లా కార్యాలయానికి నియోజకవర్గ ఆఫీసు ఇప్పుడు పోటీగా మారింది. ఇదంతా ఎందుకు జరిగిందో ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదు. పార్టీలో ఆధిపత్య పోరులో భాగంగానే ఇది జరిగిందా? అన్న అనుమానాలు కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయిజడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన హయాంలో ఇప్పటివరకు ప్రారంభోత్సవం తప్ప జిల్లా పార్టీ కార్యాలయంలో ఒక్క సమావేశం కూడా జరగలేదు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనూ ఎలాంటి సందడి లేకుండా బోసిపోయింది. జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కేంద్రంగా పార్టీ వ్యవహారాలు కొనసాగాయి. దాంతో జిల్లా పార్టీ ఇన్చార్జ్‌కి పెద్దగా పనుండేది కాదని, పార్టీ కార్యకలాపాలు పర్యవేక్షించాల్సిన అవసరం కూడా రాలేందంటారు. పార్టీకి సంబంధించి ఏ పనులైన నేరుగా అధిష్టానంతో చర్చించుకొని నాటి ఎమ్మెల్యేలే చేయించుకునేవారట. దాంతో అటు జిల్లా అధ్యక్షుడు, ఇటు పార్టీ జిల్లా కార్యాలయాలకు ప్రాధాన్యత లేకుండా పోయిందిఎన్నికల తర్వాత సడన్‌గా మరో జిల్లా కార్యాలయం పుట్టుకు రావడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొదటి నుంచి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో.. శ్రీనివాసగౌడ్ పర్యవేక్షించే నియోజకవర్గ కార్యాలయంలోనే పార్టీ హడావిడి జరుగుతోంది. లక్ష్మారెడ్డి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండం వల్లే ఇలాంటి పరిణమాలు చోటు చేసుకుంటున్నాయని కేడర్ భావిస్తుంది. జిల్లా కేంద్రంలో తాను హడావిడి చేస్తే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో తనకు నేరుగా అభిప్రాయ బేధాలు వస్తాయని, లేనిపోని తలనొప్పి ఎందుకని లక్ష్మా రెడ్డి భావిస్తున్నట్లు చెప్తున్నారు.ఏదేమైనా సడన్‌గా నియోజకవర్గ కార్యాలయం? జిల్లా కార్యాలయంగా మార్పు చెందడంతో క్యాడర్ లో గందరగోళం నెలకొంది. ఇద్దరు మాజీ మంత్రుల మధ్య గ్యాప్ కారణంగానే శ్రీనివాసగౌడ్ నియోజకవర్గం ఆఫీసుకి జిల్లా పార్టీ కార్యాలయం బోర్డు పెట్టించారంటున్నారు. మొత్తానికి ఓటమి తర్వాత కూడా పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతల రాజకీయం ఎవరికీ అంతుపట్టకుండా తయారైంది.

# షకీల్, ఆయన కుమారుడు... పరార్

నిజామాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే ఆ ఎమ్మెల్యేకి ఒక ప్రత్యేకత ఉండేది. ఆయన హడావుడి కూడా అలాగే ఉండేది. అయితే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయాక ఆయన మాయమయ్యారంట. దాంతో అక్కడ గులాబీపార్టీ పట్టించుకునే దిక్కు లేక అనాధలా తయారైందంట. గత ఎన్నికల్లో అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆ మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు నియోజక వర్గాన్ని వదిలేసి సంవత్సరం గడుస్తుందంట. పార్టీ కార్యకర్తలకు పెద్దదిక్కుగా ఉండాల్సిన ఆయన నాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటం ఎందుకో? ఎవరికీ అంతుపట్టడం లేదంట.. అసలు మిస్సింగ్ అయిన ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరు?? ఆ నియోజకవర్గం ఏది?నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజవర్గం ఒకప్పుడు బీఆర్ఎస్‌కి కంచుకోట. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ గెలిచి .. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోనే ఏకైన మైనార్టీ ఎమ్మెల్యేగా పేరుపొందిన మహ్మద్ షకీల్ ఇప్పుడు నియోజకవర్గంలో కనిపించడం మానేశారు. గత సంవత్సర కాలంగా పార్టీకి, నియోజకవర్గానికి దూరం ఉంటూ తన సతీమణి అయోషా ఫాతిమాకు పెత్తనం అప్పగించి విదేశాలకు వెళ్లిపోయారు .. షకీల్‌తో పాటు ఆయన కొడుకు సాహిల్‌పై ఉన్న కేసుల నేపథ్యంలో అప్పటినుంచి ఇండియాకు రాలేదు. అయితే ఇప్పటికే రాష్ట్ర పోలీసు శాఖ షకీల్ ఆయన కొడుకు రాహిల్‌పై ఉన్న కేసులు నేపథ్యంలో లుకౌట్ నోటీసులు జారీ చేసింది.ఈ ఏడాది ఆరంభంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రజాభవన్ వద్ద రోడ్డు ప్రమాదం చేశాడు. కొడుకుని తప్పించడానికి షకీల్ తీవ్ర ప్రయత్నాలు చేశారు. యాక్సిడెంట్ కేసులో తనకుమారుడిని తప్పించడానికి షకీల్ సహకరించాడని అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆ ఇద్దరితో పాటు మరో నలుగురు విదేశాలకు పారిపోవటంతో లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. అప్పటినుంచి మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ తన నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడడం లేదు.షకీల్ పారిపోతూ నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలు తన సతీమణి ఫాతిమాకు అప్పగించారంట. అప్పటి నుంచి బీఆర్ఎస్ పిలుపు మేరకు ఫాతిమా అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే ఆమె కార్యకర్తలకు బలమైన భరోసా ఇవ్వలేక పోతున్నారని పార్టీ వర్గాలు పెదవి విరుస్తున్నాయి. గత ఎన్నికల్లో షకీల్ మీద కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గెలుపొందారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, సుదర్శన్‌రెడ్డి బలమైన నేత అవ్వడం, దానికి తోడు మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయమన్న ప్రచారంతో ? బోధన్‌లో కారు పార్టీ మొత్తం కాళీ అవుతుందంట. ఇప్పటికే మున్సిపల్ ఛైర్మెన్ తూము పద్మాశరత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దాంతో బీఆర్ఎస్‌లో మిగిలింది రూపాయిలో చారణా భాగమే అంటున్నారు? వాళ్ళను అయినా కపడుకుంటారో లేదో అన్న చర్చ నియోజకవర్గంలో నడుస్తుంది.బోధన్ నియోజవర్గానికి షకీల్ దూరమవ్వడంతో.. ఆయన భార్య ఫాతిమా పార్టీకి, కేడర్‌కి తానే పెద్ద దిక్కని నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఆమె కార్యకర్తలకు పూర్తిస్థాయిలో భరోసా ఇవ్వలేకపోతున్నారంట. రాష్ట్రంలోనే మైనార్టీ ఫుడ్ బ్యాంక్ ఉన్న నియోజకవర్గాల్లో బోధన్ నియోజకవర్గ ఉంటుంది. అక్కడ తరచూ పొలిటికల్ వివాదాలు, ఇసుక మాఫియా ఆగడాలు, వివిధ ఇల్లీగల్ యాక్టివిటీస్ చోటుచేసుకుంటాయి. అంత వివాదాస్పదమైన నియోజవర్గం కాబట్టే ఫాతిమా వివాదాలు, కార్యకర్తల పంచాయతీలు పరిష్కరించలేక పోతున్నారంట.ఇక వచ్చే ఎన్నికల్లో తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఫాతిమా ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా నాలుగు సంవత్సరాలు సమయం ఉండడంతో .. అప్పటికి ఆమెకు బీఆర్ఎస్ టికెట్ ఇస్తుందో? లేదో? చూద్దాం లే అని కేడర్ లైట్ తీసుకుంటుందంట.. మరి లుక్‌ఔట్ నోటీసులు ఉన్న మాజీ ఎమ్మెల్యే షకీల్ నాలుగేళ్లకైనా విదేశాల నుంచి తిరిగివస్తారా?.. ఆయన్ని రప్పించడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా?.. బోధన్ బీఆర్ఎస్‌కు దిక్కెవరన్నది సెగ్మెంట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# పట్టణ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

**- మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి: పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు. మంథని, సుల్తానాబాద్ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరైన రోడ్లు, డ్రైయిన్, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని , రోడ్డు విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకం గా ఉన్న విద్యుత్ పోల్స్ ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాలలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, మున్సిపాలిటీలలో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు లేట్ కాకుండా చూడాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని అన్నారు. సుల్తానా బాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దార్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారు లకు తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జైలు నుంచి విడుదలైన 16 మంది రైతులు

**- ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల నినాదాలు తమను అన్యాయంగా అరెస్ట్ చేశారని మండిపాటు**

సంగారెడ్డి: లగచర్ల ఘటనలో అరెస్టయిన 16 మంది లగచర్ల రైతులు సంగారెడ్డి జైలు నుంచి విడుదలయ్యారు. ఈ ఉదయం వీరంతా జైలు నుంచి బయటకు వచ్చారు. దాదాపు నెల రోజుల పాటు వీరు జైల్లో ఉన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన రైతులకు బీఆర్ఎస్ నేతలు, గిరిజన సంఘాలు స్వాగతం పలికాయి. మరోవైపు జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమను అన్యాయంగ అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఘటన జరిగిన సమయంలో ఆ ప్రదేశంలో తాము లేమని చెప్పారు. అర్ధరాత్రి తమను అరెస్ట్ చేసి పరిగి పోలీస్ స్టేషన్ లో చిత్రహింసలకు గురి చేశారని మండిపడ్డారు. తమకు పరిహారం, ఉద్యోగాలు ఇచ్చినా ప్రభుత్వానికి భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. జైల్లో ఉన్న మిగిలిన రైతులకు కూడా బెయిల్ ఇప్పించాలని కోరారు. తమ గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి ఈ గొడవకు కారణమని, ఆయనను ఇంతవరకు అరెస్ట్ చేయలేదని చెప్పారు. శేఖర్ ను విచారిస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. జైలు నుంచి విడుదలైన రైతులకు నాంపల్లి కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ పత్రాలు నిన్న ఆలస్యంగా జైలు అధికారులకు చేరాయి. దీంతో, రైతులు నిన్న విడుదల కాలేదు. ఈ క్రమంలో ఈ ఉదయం వీరు జైలు నుంచి విడుదలయ్యారు.

## 5 నిమిషాల ముందు చెప్పాడు..
# అశ్విన్ రిటైర్మెంట్‌తో నిజంగా షాకయ్యా

**ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా చెప్పిన దిగ్గజ స్పిన్నర్**
**షాకింగ్ నిర్ణయంతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన అశ్విన్**
**అశ్విన్ రిటైర్మెంట్‌పై మెల్‌బోర్న్‌లో విలేకరులతో మాట్లాడిన జడేజా**
**ఆ రోజంతా తామిద్దరం కలిసే కూర్చున్నా.. కనీసం ఆ సూచన కూడా చేయలేదని వ్యాఖ్య**
**అశ్విన్ ఆలోచనాశైలి ఇలాగే ఊహాతీతంగా ఉంటుందని చమత్కరించిన జడ్డూ**

టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా చెప్పి అందిరికీ షాకిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ మధ్యలో అతడు ఇలాంటి షాకింగ్ నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇదే విషయమై తాజాగా తోటి స్పిన్నర్ రవీంద్ర జడేజా మాట్లాడుతూ అశ్విన్ రిటైర్మెంట్ తనకు నిజంగా షాకిచ్చిందన్నాడు. ఆ రోజంతా తామిద్దరం కలిసే కూర్చున్నామని, కానీ రిటైరయ్యే ఐదు నిమిషాల ముందు తనతో ఆ విషయం చెప్పినట్లు జడ్డూ పేర్కొన్నాడు.




మెల్‌బోర్న్‌లో జడేజా విలేకరులతో మాట్లాడుతూ.. "ఆ రోజంతా ఇద్దరం కలిసే కూర్చున్నాం. కానీ రిటైరయ్యే 5 నిమిషాల ముందు, అంటే ప్రెస్ మీట్ ముందు నాకు అశ్విన్ విషయం చెప్పాడు. చాలా షాకయ్యా. అతని ఆలోచనాశైలి అలాగే ఊహాతీతంగా ఉంటుంది. ఇది జరగబోతోందని ఎవరో నాకు చెప్పారు. కానీ, నేను నమ్మలేదు. నా ఆన్-ఫీల్డ్ మెంటార్ లాగా ఉండేవాడు. ఇకపై అతణ్ని చాలా మిస్ అవుతాను. మేము బౌలింగ్ భాగస్వాములుగా చాలా ఏళ్లుగా కలిసి ఆడాం. మ్యాచ్ పరిస్థితికి సంబంధించి మేము మైదానంలో ఒకరికొకరు తరచూ సందేశాలు పంపించుకునే వాళ్లం. ఇప్పుడు నేను ఈ విషయాలన్నింటినీ కోల్పోతాను. రెడ్‌బాల్ క్రికెట్‌లో భారత్ తరఫున అశ్విన్ చాలా కీలక పాత్ర పోషించాడు. అతడి స్థానాన్ని భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లకు ఇది మంచి అవకాశం. అశ్విన్ స్థానం భర్తీ చేసే ప్రస్తుత ప్లేయర్లలో వాషింగ్టన్ సుందర్ ఫస్ట్ చాయిస్ అనేది నా అభిప్రాయం. భారత జట్టు త్వరలోనే మెరుగైన ఆల్‌రౌండర్, బౌలర్‌ని పొందుతుందని ఆశిస్తున్నాను" అని జడేజా చెప్పుకొచ్చాడు. ఇక రవిచంద్రన్ అశ్విన్ తన టెస్టు కెరీర్‌లో 106 మ్యాచులు ఆడాడు. 37సార్లు ఐదు వికెట్ల హాల్ నమోదు చేశాడు. మొత్తంగా 537 వికెట్లు తీశాడు. అలాగే 3,503 పరుగులు చేశాడు. అశ్విన్ భారత జట్టు తరఫున ఎంతంటి కీరోల్ పోషించాడనేది ఈ గణాంకాలే చెబుతాయి.

# టీమిండియా కెప్టెన్‌గా అతనే బెస్ట్ ఆప్షన్: ఆసీస్ మాజీ కెప్టెన్

టీమిండియా కెప్టెన్‌గా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే సరైన ఆప్షన్ అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్ అన్నాడు. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా సారథ్య బాధ్యతలు అతనికే ఇవ్వాలని సూచించాడు.

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాను నడిపించిన విషయం తెలిసిందే.

వ్యక్తిగత కారణాలతో ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ దూరం కాగా.. బుమ్రా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. అసాధారణ కెప్టెన్సీతో పాటు అద్భుత బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో భారత్‌కు చారిత్రాత్మక విజయాన్నందించాడు. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌కు రోహిత్ శర్మ అందుబాటులో రావడంతో అతనే జట్టును నడిపించగా.. టీమిండియా 10 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.

బ్రిస్బేన్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డ్రాతో గట్టెక్కింది. రోహిత్ శర్మ అటు బ్యాటర్‌గానూ.. ఇటు కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. చివరి రెండు టెస్ట్‌ల్లోనూ రోహిత్ విఫలమైతే.. కెప్టెన్సీకి గుడ్ బై చెబుతాడని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియాకు బుమ్రా అద్భుతమైన కెప్టెన్సీ ఆప్షన్ అవుతాడని అలెన్ బోర్డర్ అభిప్రాయపడ్డాడు.




'జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా అసాధారణ బౌలింగ్‌తో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా తనను తాను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. ఫీల్డ్ సెటప్ కూడా అద్భుంగా సెట్ చేశాడు. అతని బౌలింగ్ శైలి ఇతర బౌలర్ల కంటే భిన్నంగా ఉంటుంది.

ముఖ్యంగా మణికట్టు, బంతిని వదిలే స్థానం కాస్త ఆలస్యంగా ఉంటుంది. అతని రన్నప్ కూడా భిన్నంగా ఉంటుంది. దాంతో బుమ్రా బౌలింగ్‌లో బ్యాటర్లు ఇబ్బంది పడుతున్నారు.'అని అలెన్ బోర్డర్ వివరించాడు. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్ట్ మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది.

# బోర్డర్‌లో స్టేడియం నిర్మించి ఆడుకోండి..
## భారత్-పాక్ జట్లపై స్టార్ బ్యాటర్ సెటైర్స్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)పై ఆ జట్టు వెటరన్ బ్యాటర్ అహ్మద్ షెజాద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. హైబ్రిడ్ మోడల్‌కు ఒప్పుకొని పీసీబీ బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకుందని అభిప్రాయపడ్డాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై నెలకొన్న అనిశ్చితికి ఐసీసీ తెరదించిన విషయం తెలిసిందే. హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీ జరుగుతుందని ఐసీసీ గురువారం ప్రకటించింది. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని వెల్లడించింది. అదే విధంగా 2027 వరకు భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ కూడా తటస్థ వేదికగా మ్యాచ్‌లు ఆడుతుందని పేర్కొంది. అతి త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపింది.



**గోల్డెన్ ఛాన్స్ మిస్..**

కేవలం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్న భారత్, పాక్ జట్లు ఇక నుంచి తటస్థ వేదికల్లో ఆడనుండటంపై అహ్మద్ షెజాద్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ ద్వారా భారత జట్టుకు ఆతిథ్యమిచ్చే బంగారం లాంటి అవకాశం పాకిస్థాన్‌కు వచ్చింది. అన్ని క్రికెట్ బోర్డులు ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు అంగీకరించాయి. అగ్రిమెంట్‌పై సంతకాలు కూడా చేశాయి.


ఈ విషయంలో ఐసీసీకి ఏ మాత్రం వెనకడుగు వేసే అవకాశం లేదు. కానీ పీసీబీ ఈ అవకాశాన్ని చేజార్చుకుంది.ఇక భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తుందనే విషయాన్ని మనమంతా మర్చిపోవాలి. ఐసీసీ ఈవెంట్ ద్వారానే భారత్‌ను పాకిస్థాన్‌కు తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆ అవకాశాన్ని కూడా పాక్ వదులుకుంది.

**బోర్డర్‌లో స్టేడియం..**

ఇటీవలే నేను ఓ పోడ్‌కాస్ట్ చేశాను. అందులో భారత్, పాకిస్థాన్ జట్లకు ఓ సలహా ఇచ్చాను. ఇరు దేశాల సరిహద్దులో స్టేడియం నిర్మించి ఓ గేట్ పాకిస్థాన్‌వైపు.. మరో గేట్ భారత్‌వైపు పెట్టాలని సూచించాను. ఇరు జట్ల ఆటగాళ్లు తమ దేశం వైపు ఉన్న గేట్లలో నుంచి వచ్చి ఆడుతారు. ఇందుకు కూడా భారత ఆటగాళ్లకు, ఆ దేశ ప్రభుత్వానికి ఇబ్బంది కలగవచ్చు. ఎందుకంటే ఆ దేశ ఆటగాళ్లు మా దేశం వైపు ఉన్న మైదానంలోకి రావాలంటే వీసాలు కావాలేమో'అని షెజాద్ అహ్మద్ సెటైర్లు పేల్చాడు. 2012-13 తర్వాత ఇరు దేశాల మధ్య క్రికెట్ సత్సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. భారత్ చివరిసారిగా 2008లో పాకిస్థాన్‌లో ఆసియాకప్ కోసం పర్యటించింది. అప్పటి నుంచి కేవలం ఐసీసీ, ఏసీసీ టోర్నీల్లో మాత్రమే ఇరు జట్లు తలపడుతున్నాయి. పాకిస్థాన్ మాత్రం 2016 టీ20 ప్రపంచకప్‌తో పాటు వన్డే ప్రపంచకప్ 2023 కోసం భారత్‌లో పర్యటించింది.

# టీమిండియా మాజీ క్రికెటర్ భారీ మోసం.. అరెస్ట్ వారెంట్ జారీ!

టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప భారీ మోసం వెలుగులోకి వచ్చింది. కర్ణాటకలోని పులకేశినగర్ పోలీసులు స్టార్ క్రికెటర్‌ను అరెస్ట్ చేసేందుకు వారెంట్ జారీ చేశారు. ప్రావిడెంట్ ఫండ్(%ాఫీ%) విషయంలో రాబిన్ ఊతప్ప భారీ అవకతవ కలకు




పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దాంతో పీఎఫ్ రిజినల్ కమీషనర్ గోపాల్ రెడ్డి ఊతప్పపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.

భారత మాజీ క్రికెటర్‌ను అదుపులోకి తీసుకోవాలని పులకేశినగర్ పోలీసులను ఆదేశించారు. ఊతప్ప.. సెంచరీస్ లైఫ్ స్టైల్ బ్రాండ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ కంపెనీని నిర్వహిస్తున్నారు. ఈ కంపెనీలో పనిచేసే ఉద్యోగుల జీతాల్లో నుంచి పీఎఫ్‌ను కంట్రిబ్యూషన్ అమౌంట్ కట్ చేస్తున్న ఈ సంస్థ.. వారి ఖాతాల్లో మాత్రం జమచేయడం లేదు. రూ. 23 లక్షల రూపాయలను ఈ కంపెనీ తమ ఉద్యోగుల పీఎఫ్ అకౌంట్స్‌లో జమచేయలేదు. ఈ మోసాన్ని ప్రస్తావిస్తూ పీఎఫ్ కమిషనర్ ఈ నెల 4వ తేదీనే అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశిస్తూ లేఖను పంపించారు. అయితే ఊతప్ప ఇళ్లు మారడంతో అతనికి పంపించిన అరెస్ట్ వారెంట్ తిరిగి పీఎఫ్ ఆఫీస్‌కు వచ్చింది. భారత మాజీ క్రికెటర్ ఇళ్లను కనుగోవడంతో ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు.

ఈ నెల 27 లోపు పీఎఫ్ అమౌంట్ జమచేయాలని లేదంటే అరెస్ట్ తప్పదని వారెంట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం రాబిన్ ఊతప్ప కుటుంబం దుబాయ్‌లో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. రాబిన్ ఊతప్ప భారత్ తరఫున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. 54 వన్డేల్లో 1183 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లోనూ పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.

# టీమిండియాకు బ్యాటింగే భారం

హైదరాబాద్: టీమిండియాను కొంత కాలంగా బ్యాటింగ్ సమస్య వెంటాడుతున్న సంగతి తెలిసిందే. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌తో పాటు తాజాగా ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను భారత్‌ను ఈ సమస్య వేధిస్తోంది. ఆసీస్‌తో జరిగిన మూడు టెస్టులోనూ భారత బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు.



యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌తో పాటు సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు పేలవమైన బ్యాటింగ్‌తో నిరాశ పరుస్తున్నారు. భారీ ఆశలు పెట్టుకున్న యశస్వి, గిల్‌లు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమవుతున్నారు. కొంతకాలంగా టెస్టుల్లో అదరగొట్టిన వీరిద్దరూ ఆసీస్ గడ్డపై మాత్రం పూర్తిగా నిరాశ పరుస్తున్నారు. ఇద్దరు తమ సహజ శైలీలో బ్యాటింగ్ చేయలేక పోతున్నారు. వీరి వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. మిగిలిన రెండు మ్యాచుల్లోనైనా వీరు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచాల్సిన అవసరం ఉంది. లేకుంటే టీమిండియాకు మిగిలిన మ్యాచుల్లోనూ ఇబ్బందులు తప్పక పోవచ్చు.

**తీరు మారాల్సిందే..**

వరుస వైఫల్యాలు చవిచూస్తున్న టీమిండియా బ్యాటర్లు తమ బ్యాటింగ్‌ను మెరుగు పరుచుకోవడంపై దృష్టి పెట్టడం లేదు. సీనియన్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి బ్యాటర్ చెత్త బ్యాటింగ్‌తో నిరాశకు గురి చేస్తున్నాడు. పరుగుల యంత్రంగా పేరు తెచ్చుకున్న విరాట్ కోహ్లి పూర్తిగా తేలిపోతున్నాడు. ఇప్పటి వరకు ఆడిన మూడు టెస్టుల్లోనూ విఫలమయ్యాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచలేక పోయాడు. ఈ సిరీస్‌లో జట్టుకు అండగా నిలుస్తాడని ఆశిస్తే పేలవమైన బ్యాటింగ్‌తో టీమ్‌కు భారంగా మారాడు.

ఒకప్పుడూ ప్రత్యర్థి జట్ల బౌలర్లకు సింహాస్వప్నంగా ఉన్న కోహ్లి ఇటీవల కాలంలో ఫామ్ లేమీతో బాధపడుతున్నాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో కూడా పూర్తిగా నిరాశ పరిచాడు. బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లోనూ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 15 పరుగులకు మంచి స్కోరును సాధించలేక పోయాడు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మది కూడా ఇలాంటి పరిస్థితే. ఇప్పటి వరకు ఆడిన రెండు టెస్టుల్లోనూ విఫలమయ్యాడు. అడిలైడ్ టెస్టులో అయితే రెండు ఇన్నింగ్స్‌లలోనూ సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. మూడో టెస్టులో కూడా తేలిపోయాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్‌ది కూడా ఇలాంటి పరిస్థితే. అతను కూడా వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. రానున్న మ్యాచుల్లోనైనా రోహిత్, కోహ్లి, పంత్‌లు మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాల్సి ఉంటోంది. ఈ సిరీస్‌లో కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా తప్ప మిగతా బ్యాటర్లు పూర్తిగా విఫలమవుతూ వస్తున్నారు. దీంతో ప్రతి మ్యాచ్‌లోనూ టీమిండియాకు బ్యాటింగ్ కష్టాలు ఎదురవుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బ్యాటర్లు తమ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే జట్టుకు ప్రయోజనంగా ఉంటుందిఉంటుంది.

# ఆసీస్ జట్టులోకి 19 ఏళ్ల కుర్రాడు.. ఎవరీ కొన్‌స్టాస్?

భారత్‌తో సొంతగడ్డపై జరుగుతున్న ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చివరి రెండు టెస్ట్‌లకు ఆస్ట్రేలియా తమ జట్టులో కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా ఆ జట్టు మాజీ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ స్థానాన్ని భర్తీ చేయలేకపోతుంది.



భారత్‌తో సిరీస్‌లో తొలి మూడు టెస్ట్‌ల్లో నాథన్ మెక్‌స్వీనికి ఓపెనర్‌గా అవకాశం ఇవ్వగా అతను దారుణంగా విఫలమయ్యాడు.

ఈ సిరీస్‌తోనే అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి అరంగేట్రం చేసిన మెక్‌స్వీని ఐదు ఇన్నింగ్స్‌ల్లో 14.42 సగటుతో 72 పరుగులే చేశాడు. ఈ ఐదు ఇన్నింగ్స్‌ల్లోనూ జస్‌ప్రీత్ బుమ్రాకే వికెట్ సమర్పించుకున్నాడు. దాంతో అతన్ని చివరి రెండు టెస్ట్‌లకు తప్పించిన క్రికెట్ ఆస్ట్రేలియా.. 19 ఏళ్ల సామ్ కొన్‌స్టాస్ అనే కొత్త ఆటగాడికి అవకాశామిచ్చింది.

**ఎవరీ కొన్‌స్టాస్..?**

మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే బాక్సింగ్ డే టెస్ట్‌లో ఈ 19 ఏళ్ల కుర్రాడు అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అదే జరిగితే గత 70 ఏళ్లలో ఆసీస్ తరఫున అరంగేట్ర చేయనున్న అత్యంత పిన్న వయస్కుడిగా సామ్ కొన్‌స్టాస్ చరిత్రకెక్కనున్నాడు. ఆసీస్ జట్టులోకి వచ్చిన ఈ కొత్త కుర్రాడి గురించి తెలుసుకునేందుకు భారత అభిమానులు తెగ ఆసక్తి చూపిస్తున్నారు.

**భారత్‌పై శతకం..**

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు భారత్-ఏ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కొన్‌స్టాస్ 73 పరుగులతో రాణించాడు. ఆ తర్వాత భారత జట్టుతో జరిగిన పింక్ బాల్ ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ 107 పరుగులతో సత్తా చాటాడు. భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొని సెంచరీ చేసి ఆసీస్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఇప్పటి వరకు 11 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన కొన్‌స్టాస్ 42.23 సగటుతో 718 పరుగులు చేశాడు. ఇందులో 2 శతకాలతో పాటు 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టాపార్డర్‌లో బ్యాటింగ్ చేయడంతో పాటు ఆఫ్ స్పిన్ బౌలింగ్ చేయడం కొనస్టాస్ ప్రత్యేకత.

**సమంగా ఇరు జట్లు..**

సామ్ కొన్‌స్టాస్ బ్యాటింగ్‌లో వైవిధ్యం కనిపించడంతోనే అతన్ని జట్టులోకి తీసుకున్నట్లు ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు. గత మూడు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధించగా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో ఆసీస్ గెలుపొందింది. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకుంది. చివరి రెండు టెస్ట్‌లు గెలిచిన జట్టే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడంతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2025 ఫైనల్ బెర్త్ దక్కించుకుంటుంది.

**చివరి రెండు టెస్ట్‌లకు ఆస్ట్రేలియా జట్టు:**

ప్యాట్ కమిన్స్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లీస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కోన్‌స్టాస్, మార్నస్ లబుషేన్, నాథన్ లయన్, మిచెల్ మార్ష్, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

# టీమిండియాకు పీడకలగా మారిన ఓటములు!

ఈ ఏడాది టీమిండియాకు మిశ్రమంగా సాగింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయం ఆనందంలో ముంచెత్తితే.. కొన్ని ఓటములు పీడకలగా మిగిలిపోయాయి.



క్రికెట్ చరిత్రలోనే ఎరగని పరాజయాలు టీమిండియా ప్రతిష్టను దిగజార్చాయి. ముఖ్యంగా శ్రీలంకతో వన్డే సిరీస్ కోల్పోవడం.. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం భారత జట్టుతో పాటు అభిమానులకు తీవ్ర బాధను కలిగించింది. టీ20 ప్రపంచకప్ విజయానంతరం బంగ్లాదేశ్‌తో సొంతగడ్డపై జరిగిన 2 టెస్ట్‌ల సిరీస్‌ను గెలిచిన టీమిండియా.. అదే జోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేస్తుందని అంతా భావించారు. మరోవైపు న్యూజిలాండ్ కూడా శ్రీలంక చేతిలో చిత్తయ్యి భారత్‌లో అడుగుపెట్టింది. దాంతో భారత్ సునాయసంగా గెలుస్తుందని అంచనా వేసారు. కానీ బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లోనే న్యూజిలాండ్.. భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసి దిమ్మతిరిగే షాకిచ్చింది.

ఇదే ఆధిపత్యాన్ని చెలాయించి సంచలన విజయాన్నందుకుంది. పుణె వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో స్పిన్ వికెట్‌తో దెబ్బతీయాలనుకున్న టీమిండియా వ్యూహం బ్యాక్ ఫైర్ అయ్యింది. న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ 13 వికెట్లతో సత్తా చాటడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. దాంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే న్యూజిలాండ్ భారత గడ్డపై తొలి సిరీస్ విజయాన్నందుకుంది. ముంబై వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లోనూ భారత్ తేలిపోయింది. మరోసారి స్పిన్ వికెట్‌ను రెడీ చేసి మూల్యం చెల్లించుకుంది. దాంతో క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సొంతగడ్డపై ముడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది.

ఈ సిరీస్‌కు ముందు శ్రీలంక పర్యటనలో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురైంది. శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా కోల్పోయింది. 1997 తర్వాత శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ చేజార్చుకుంది.

ఈ సిరీస్‌లోనూ స్పిన్ బౌలింగ్‌కే టీమిండియా తడబడింది. శ్రీలంక బౌలర్లు దునిత్ వెల్లలేగే, జెఫ్రీ వాండర్సే భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టారు. ఈ రెండు సిరీస్‌ల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యారు. దాంతో భారత్‌కు ఘోర పరాజయాలు తప్పలేదు. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ రెండు సిరీస్ పరాజయాలు పీడకలగా మిగిలిపోయాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**